నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 17 జనవరి 2024 : పేజీలు 12

# పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింభాలు

## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:**పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయన నివాస గృహంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి గాలిపటం ఎగరేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మకర సంక్రాంతి పెద్దల పండుగ, అల్లుళ్ల పండుగ, రైతుల పండుగగా అభివర్ణించారు. ప్రకృతికి, మనిషికి మధ్య ఉన్న అనుబంధాన్ని తెలిపే పండుగ అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలవల్ల వ్యవసాయం గిట్టుబాటుకాక అప్పుల ఊబిలో కూరుకుపోయి, రైతుల మొఖాల్లో సంతోషం కనిపించడం లేదనివాపోయారు. కాంగ్రెస్ అధికారంలోకివస్తే రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీచేసి, వ్యవసాయాన్ని పండుగచేస్తుందని తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రేక్షకులను ఆకట్టుకున్న శ్రీకృష్ణ తులాభార నాటకం.... 4లో



19న కమలాపురంలో రా.. కదలిరా... సభ 4లో



పల్లె ముంగిట పండుగ ముచ్చట...సంతోషాల క్రాంతి సంక్రాంతి



పశువులతో కనువిందుగా కనుమ పండుగ.. 2లో



# దగ్గర పడుతున్న ఎన్నికలు ప్రధాన పార్టీలు బిజీ బిజీ

- దేశంలోనూ రాష్ట్రంలోను మరలా ఒకేసారి ఎన్నికలు
- ఇంకా అభ్యర్థుల ఖరారులోనే టిడిపి, వైఎస్ఆర్సిపి
- టికెట్ వస్తాయా.. రాదా అన్న సందిగ్దంలో వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యేలు
- వలసలుగా వెళుతున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు
- ఎవరు పోతెనేం... బటన్ నొక్కాం.. ప్రజలే ఓట్లు వేస్తారన్న ఆలోచనలో సీఎం
- వేచి చూడాల్సిందే అంటున్న ఇరు పార్టీలు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన కొందరి ఎమ్మెల్యేలో వలసదారి పట్టడం జరుగుతోంది. అదేవిధంగా ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొంత మేరకు జాబితాను కూడా అభ్యర్థులను ఖరారు చేస్తూ విడుదల కూడా చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వ మాత్రం సంక్షేమం పేరుతో అన్ని పథకాలను అర్హులైన వారికి వాలంటీర్ల ద్వారా చేరవేయడం కాకుండా ప్రతి ఒక్కరికి లబ్ధి పొందేలా ప్రతి పథకాన్ని అందజేశామని నేరుగా అర్హుల అకౌంట్లోకి వారి విధులను జమచేయడం కూడా జరిగిందని దీంతో ప్రజలఓటే తమకు శిరోధారి యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధీమాతో ఉన్నట్లు పార్టీ చెబుతోంది.పార్టీలో సక్రమంగా పనిచేయని వారిని మాత్రమే పంపిణత చేశామంటూ ఓవైపు పార్టీ చెప్పుకుంటుండగా మరోవైపు తమకు నచ్చకే వచ్చేసాము అని చెప్పేసి బయటికి వచ్చిన ఎమ్మెల్యేలు బయట ప్రచారాలు చేయడం జరుగుతోంది. టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ఇంకా టికెట్ల విషయంలో అభ్యర్థులను నేటికీ ఖరారు చేయకపోవడంతో వైసీపీలో నుండి బయటకు వచ్చేసిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా టిడిపి వైపు టికెట్ కోసం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక టికెట్ కోసం టిడిపిలో నలుగురు ఐదు మంది పోటీ పడడంతో టికెట్ ఎవరికి ఇవ్వాలన్న సందిగ్ధంలో మాజీ సీఎం కూడా దూర ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది కొత్తవారిని పెడితే నెగ్గుతారా పాతవారిని పెడితే కలిసిపోతారా అన్న పార్టీ అభ్యర్థులపై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే టిడిపి జాబితానుకూడా కొంత మేరకు సిద్ధంచేసినట్లు కూడా సమాచారం. నెలఆఖరిలో కూడా ఇరుపార్టీలకు సంబంధించి జాబితావిడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు కొంతమంది ప్రముఖుల నుండి అందిన సమాచారం. ఇదేవిధంగా 2004, 2009, 2014లలో పార్లమెంటుకు, అసెంబ్లీకీ ఎన్నికలు జరిగాయి. 2004,2009 లలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మ్రోగించింది. ఆ సమయాల్లో వైఎస్ రాజశేఖర్రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్‌నేతగా ఉన్నారు. తరువాత కొంతకాలానికి వైఎస్ఆర్ కాలధర్మం చెందారు. ఆవెంటనే రాష్ట్రం విడిపోవడం తరువాత వచ్చిన ఎన్నికల్లో అంటే 2014 వచ్చిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్





లో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించింది. వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా పోటీపడి ప్రతిపక్ష హెరీదాలో నిలిచింది. తరువాత 2019లో జరిగిన ఎన్ని కల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీమెజారిటీతో విజయఢంకా మోగించింది. ప్రస్తుతం 2024 మార్చి, ఏప్రిల్‌నెలల్లో సాధారణ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల ల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు పొత్తుతో పోటీచేయడానికి సన్నాహాలు చేసికుంటున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే అనేక అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిం చినట్లు చెబుతూ ప్రజల ముందుకు సాగిపోతున్నారు. అంతేకాకుండా ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికి రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ముం దుకు తీసుకుపోతున్నట్లు సీఎం చెబుతూ ప్రజల్లోకి వెళుతున్నారు. ఇక నెలలోనే కేంద్ర, రాష్ట్ర సాధారణ ఎన్నికల కోడ్ వెలువడే అవకాశం ఉంది. ఈసారి తెలుగుదేశం, జనసేనకలసి, వైఎస్ఆర్ సీపీ ఒంటరిగా తీవ్రమైన పోటీ ఏర్పడే అవకాశం ఉంది. మిగతా 2లో

# సిఎంను కలిసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కడప విమానాశ్రయంలో స్వాగతం పలికిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, మైదుకూరు వైకాపా సమన్వయకర్తశెట్టిపల్లె నాగిరెడ్డి పలికారు.మంగళవారం అనంతపురం జిల్లా పాలసముద్రంలో జరిగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమంలో పాల్గొనేందుకు కడప విమానాశ్రయం నుండి హెలికాప్టర్లో బయలుదేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కలిసి కొద్దిసేపు రాజకీయ అంశాలపై శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఆయన తనయుడు నాగిరెడ్డి రాజకీయ సమీకరణాలపై చర్చించారు.



# హనుమత్ వాహనంపై కొలువైన చెన్నకేశవుడు

## -పలు గ్రామాల్లో వైభవంగా సాగిన పారువేట



**రాజుపాళెం మేజర్ న్యూస్:** ప్రసిద్ధి గాంచిన వెల్లాల పుణ్యక్షేత్రం నుంచి హనుమత్ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవ స్వామి, నంది వాహనంపై గంగా పార్వతీ సమేత భీములింగేశ్వర స్వామి, పారువేట ఉత్సవం సోమవారం అంగరంగ వైభవంగా సాగింది అతి పురాతనమైన ఈ ఆలయం నుండి ప్రతిఏటా సంక్రాంతి పండగరోజు ఈ పారువేటను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బెంగళూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రంగురంగుల పుష్పాలతో స్వామి వారి వాహనాలను అలంకరించి వాహనాలపై స్వామిఅమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను కూర్చండబెట్టారు. ఆలయం ఎదురుగా చైర్మన్ కానాల విజయలక్ష్మి ,ఈవో బి.వి. నరసయ్య మండల వైసీపీ నాయకుడు కానాల బలరామి రెడ్డి, పగిడాల సర్పంచ్ కానాల రాధ మిగతా 2లో

# మన సంస్కృతి, సంప్రదాయాలను మరవకూడదు

## -విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**రాయచోటి, మేజర్ న్యూస్:** సంబేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయగిరి వెంకట సుబ్బయ్య సంక్రాంతి పండగ చివరి రోజు అయిన కనుమ సందర్భంగా మంగళ వారం నారాయణరెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని మద్దివాళ్లపల్లెలోని తమ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు ప్రత్యేకంగా ఇచ్చిన విందులో డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్, జిల్లా మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీఖాన్, డీసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్, డీసీసీ ఉపాధ్యక్షులు యహియబాష, తంబళ్లపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్. యం.డి.ఇస్మాయిల్, పట్టణ అధ్యక్షుడు ఖాదర్, మహమ్మద్ఆబేద్, ఉదయగిరి రాంప్రసాద్, రమేష్ బాబు, రాజేంద్ర శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు అల్లాబకష్ మాట్లాడుతూ ప్రకృతి మనిషికి మధ్య ఉన్న అనుబంధాన్ని తెలియజేసే పండగ సంక్రాంతి అని అన్నారు. అన్ని పండుగలు కన్నా మిన్నగా సంక్రాంతిని తెలుగు జాతి సంస్కృతికి చెందిన కాంతి పరివేషం ఆవరిస్తోందని తెలుస్తుందన్నారు.రంజాన్, బక్రీద్ పండగ అయినా, సంక్రాంతి ఉగాది అయినా అన్ని ఆధ్యాత్మికం లో భాగమే అన్నారు. మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దం అన్నారు.

# షర్మిల పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టడం శుభపరిణామం

## -సోమిశెట్టి మనోహర్ బాబు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన వైయస్ షర్మిలకిహార్దిక శుభాకాంక్షలు.దివంగత నేత డాక్టర్ వైస్సార్ ఆశయాలను నెరవేర్చే దిశగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి పనిచేద్దాం. సోమిశెట్టి మనోహర్ బాబు అన్నారు.కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా గిడుగు రుద్రరాజుని నియమించిన అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, శ్రీమతి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీ కి, సంస్థగత ప్రధాన కార్యదర్శికి సి వేణుగోపాల్‌కి, ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జి మాణికం ఠాగూర్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వైయస్ షర్మిలా రెడ్డి పిసిసి అధ్యక్షులు నాయకత్వంలో రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకోసం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకోసం గతం కంటే రెట్టింపుగా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం కోసం కృషిచేస్తామని రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిపోయిన కాంగ్రెస్ వాదులారా తిరిగిరండి ఈదేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందాం.కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు తెలిపారు.

# పల్లె ముంగిట పండుగ ముచ్చట...సంతోషాల క్రాంతి సంక్రాంతి

**కలసపాడు మేజర్ న్యూస్ :** ఏడాదిగా ఎదురుచూస్తున్న పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినం రానే వచ్చింది ఊరువాడ భోగిమంటల సందడి , వీధులంతా ముగ్గుల ముంగిళ్ళ లో రంగవల్లులు గొబ్బెమ్మలు పొద్దున లేవగానే ఎంతో ఆహ్లాదకరంగా ప్రతి ఇంటి ప్రాంగణంలో భోగి మంటలువేశారు. మెరిసే రంగవల్లులు గంగిరెద్దుల సందడులు హరిదాసుల సంకీర్తనలు బంధువులతో ఇళ్ళన్నీ కళ కళలాడాయి. మండల కేంద్రమైన కలసపాడుతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం భోగిపండుగతో సంక్రాంతి సందడి ప్రారంభమైంది. గ్రామాలలోని వీధులలో కూడళ్ళలో ప్రజలు పెద్ద ఎత్తున భోగిమంటలు వేశారు పలుచోట్ల అర్ధరాత్రి నుంచి యువకులు పిల్లలు సైతం భోగిమంటలను వేసుకున్నారు. వీధులలో రంగురంగుల ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు ఉంచి పూలతో అలంకరించి చిన్నలు పెద్దలు పోటీలు పడి గాలి పటాలను ఎగర వేసుకున్నారు. పలు గ్రామాల్లో గొబ్బెమ్మలను పెట్టుకుని పూజలు చేశారు.పలు కుటుంబాల్లో సోమవారం మకర సంక్రాంతి సందర్భంగా పెద్దల పండుగను పురస్కరించుకుని పూజలు నిర్వహించారు. సుధూర ప్రాంతాల్లో ఉద్యోగ రీత్యా విధులు నిర్వహిస్తున్న పలువురు సంక్రాంతి సందర్భంగా పల్లె బాట పట్టి తమ స్వగ్రామాలకు రావడంతో పలు గ్రామాలలో సందడి పాత కొత్త మనుషుల మధ్య బంధువులు ఎంతో ఆనందోత్సవాలతో యువత కేరింతలు వేస్తూ ఆనందంలో మునిగి పోయారు, కేరింతలు కొడుతూ, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సంక్రాంతి సంబరాల్లో ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. పలు గ్రామాలలో యువత సందడి అందరిని ఆకర్షించింది.





# ఘనంగా మాచుపల్లి ఉరుసు మహోత్సవం

**సిద్దవటం మేజర్ న్యూస్:** మండలం లోని మాచుపల్లి గ్రామంలో వెలసిన హజరత్ సయ్యద్ షావలి దర్గా ఉరుసు మహోత్సవాన్ని ముజావర్ సయ్యద్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఊరుసులో భాగంగా సయ్యద్ షావలి దర్గాలో కడప నలుమూలాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. ఉరుసు మహోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి వైఎస్ఆర్సీపీ నాయకులు నారపురెడ్డి శ్రీనివా సులు రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, మేకల క్రిష్ణారెడ్డి, నారపురెడ్డి ఆదిరెడ్డి, నిమ్మకాయల ఉమా మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పశువులతో కనువిందుగా కనుమ పండుగ..



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం పట్టణంతో పాటు పరిసర గ్రామాల రైతులు వేపూజ మున పశువులను శుభ్రంగా కడిగి వాటికి ప్రత్యేక అలంకరణలు చేసి, చిన్నా రులు గాలిపటాలు ఎగుర వేస్తూ కనుమ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో కనువిందుగా జరుపు కున్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటు చేసిన చిట్లాకుప్ప దగ్గరకి రైతులు తమ వశువులను తరలించారు. దానికి ముందుగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆరోగ్య పరంగా సౌష్టవంగా ఉన్న పశువులకు కూడా పోటీలు నిర్వహించి డ్రమ్స్ తో పశువుల్ని ఊరేగింపుతో చిట్లకుప్పదగ్గరికి వెళ్లారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కాటమరాజుకు ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి చిట్లాకుప్పకు నిప్పు పెట్టారు. కనుమ పండగకు హాజరైన భక్తులకు ఆయన తీర్థ, ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమాలను తిలకించడానికి పట్టణానికి చెంది అనేక మంది హాజరయ్యారు.

# ప్రధాన పార్టీలు బిజీ బిజీ

**(మొదటి పేజీ తరువాయి)** ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కుమారుడు మాజీ మంత్రి నారాలోకేష్ పాదయాత్ర నిర్వహంచారు. ఈ పాదయాత్ర ఈ డిసెంబరులో ముగిసింది. పాదయాత్రలకు భారీగా జనాలు హాజరయ్యారు. చేసిన పనులు తమను గెలిపిస్తాయని అధికార వైఎస్ఆర్సిపి ధీమాగా ఉండగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తమను గెలిపిస్తాయి. అంటూ తెలుగుదేశం పార్టీఅంటోంది. తెలుగుదేశంలో అభ్యర్థుల ఎంపికపై చర్చలు మొదలయ్యాయి. సినీస్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేసేందుకు సిద్ధమైంది. తమకు వచ్చిన నియోజక వర్గాలలో మంచి గానే నాయకులకోసం ఎదురు చూస్తోంది. స్థాయి నాయకులు కూడా వస్తే చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. రాయలసీమలో మరి కొన్నిచోట్ల వైకాపాకు బలమైన నాయకత్వం ఉంది. ఇక తెలుగుదేశం పార్టీకి కోస్తాంధ్రాలో మంచి బలం ఉంది. ఇక జనసేనకు అక్కడక్కడా కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల మాత్రమే బలంఉంది. రాష్ట్రం లో ప్రస్తుతం 25 పార్లమెంటు, 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. కొన్నిరోజుల్లో జరిగే సాధారణ ఎన్నికల్లో అన్ని నియోజక పార్టీల వర్గాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ప్రస్తుతం వైఎస్ఆర్ వాటిని పార్టీ అధికారంలో కొనసాగుతోంది. 88 సీట్లు లభిస్తే వివిధ అధికారాన్ని దక్కించుకోవచ్చు. అయితే 2014 ఎన్నికల్లో టీడీపీకి 102 స్థానాలు లభించాయి. బీజేపీకి 4 సీట్లు, వచ్చాయి. వైకాపాకు 67 స్థానాలు దక్కాయి. అయితే తరువాత కొంతమంది వైకాపా ఎమ్మెల్యేలు తెలుగుదేశం గా పార్టీలోకి వెళ్ళిపోయారు. రాష్ట్రంలో గతంలో 13 జిల్లాలు ఉండగా వైఎస్ ఆర్ కాంగ్రెస్ కార్టీ ప్రభుత్వం వాటిని రెండింతలు చేసిం ది. గత ఎన్నిల్లో అంటే 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 175కుగాను 151 సీట్లను అంటే భారీగా స్థానాలను సాధించుకుంది. అప్పుడు తెలుగుదేశం పార్టీ కేవలం 23 స్థానాలకే పరిమితం అయింది. జనసేన పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితమైంది. ఇక బీజే పీ ఒక్క స్థానం కూడా లేకుండా ఘోరంగా పరాజయం ఈ సారి ఎన్నికలు హెరీరాహెూరీగా జరుగనున్నాయి. తెలుగుదేశం, జనసేన పార్టీలు కలసి పోటీ చేయబోతున్నాయి. ఇక బీజేపీ కార్యాచరణ ఇంకా అవగతం. కావడంలేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరి పోటీ చేయబోతోంది. ఇక జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో పోటీ చేసేందుకు పావులు కదుపు. సంక్రాంతి పండుగ తర్వాత రాజకీయ పార్టీల వ్యూహాలు ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. కేంద్ర ఏఎన్నికల సంఘం కూడా ఎన్నికలకు సన్నద్ధమైంది. కొత్త జాబితా తయారీ, కొత్త ఓటర్ల నమోదు లాంటి కార్యక్రమాలతో పాటు అధికారుల మార్పు చేర్పులు తదితర అంశాలపై కూడా చర్యలు తీసుకుంటోంది. రాజకీయ నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదులు తీసుకుంటోంది. సరిచేసేందుకు చర్యలు కూడా తీసుకుంటోంది. పార్టీలు కూడా ఎన్నిక సంఘాన్ని కలిసి ఫిర్యాదులు చేస్తున్నాయి. మొత్తానికి ఎన్నికల వేడి పూర్తిగా రాజుకుంది. ప్రజల్లో కూడా ఈసారి ఏపార్టీ అధికారంలోకి వస్తుంది. పార్టీ ఓటమిపాలవుతుంది అన్న దానిపై కూడా తీవ్రం చర్చ జరుగుతోంది. కొన్నిచోట్ల అప్పుడే ఏపార్టీ అధికారంలోకి వస్తుందో అనే దానిపై వందేలు కూడా కాస్తు న్నారు. అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపికపై తీవ్రంగా కస రత్తు చేస్తున్నారు. ఇందువల్ల కొందరిలో టికెట్లు వస్తాయో రావోనన్న భయంతో జ్వరం తెచ్చుకుంటున్నారు. కొందరైతే ఏడ్వను కూడా ఏడుస్తున్నారు. టికెట్లు రావని తెలిసిన వారు ఇతరపార్టీలవైపు చూస్తున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ కొందరికి టికెట్లు రాకపోవడం వారు ఇతర పార్టీలోకి వెళ్ళిపోవడం జరుగుతూ ఉంటుంది. ఇప్పటికే పార్టీలు మా రడం మొదలైంది. అంతేకాకుండా టికెట్లు తమకు వస్తాయా రావా అన్న సందిగ్ధంలో కూడా కొందరు పార్టీ ఇన్చార్జిలతో పాటు నిత్యం కార్యక్రమాల్లో పాల్గొనే అభ్యర్థులు ఆలోచనలో పడిపోయారు. ఏదిఏమైనా టిడిపి వైఎస్ఆర్సిపి పార్టీలకు సంబంధించి పూర్తి జాబితా వెలువడినంతవరకు గెలుపోటముల గురించి చెప్పలేమని పలువురు సీనియర్ నేతలు చెప్పుకుంటున్నారు.

# హనుమత్ వాహనంపై కొలువైన చెన్నకేశవుడు

**(మొదటి పేజీ తరువాయి)**ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలు చెక్కభజనల మధ్య దేవస్థానం పరివారం వెంబడి రాగా పారువేట ఉత్సవం ముందుకు సాగింది. ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించిన తర్వాత స్వామివార్లు చుట్టుపక్కల గ్రామాలకు బయలుదేరి వెళ్లారు. గోపాయ పల్లె గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ జీ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు అంజనికుమారి మహిళ భజన బృందం సభ్యులు పారువేట ఉత్సవానికి స్వాగతం పలికారు. అక్కడ ప్రత్యేక పూజలు అందుకున్న స్వామి వార్ల పారువేట నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మల్లె ముల గ్రామానికి చేరుకుంది. అక్కడ కూడా స్వామి వార్ల రాకు కోసం ప్రజలు ఎదురు చూశారు. వాహనాలను భక్తులు లాగుతూ గ్రామంలోకి వెళ్లారు. తిరిగి రాజుపాళెం మండలంలోని దద్దనాల, పగిడాల, కుమ్మర పల్లె, పర్లపాడు గ్రామాలలో పారు వేట సాగింది. ఆ గ్రామ ప్రజలు కూడా ఉత్సవమూర్తులకు ఘన స్వాగతం పలికారు.

**హర హర శివ శంభో అంటూ సాగిన పారువేట....**

అతి ప్రాచీన దేవాలయాల్లో ఒకటైన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి గంగా పార్వతి సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాలనుంచి పండగ రోజు కాకుండా కనుమ రోజు టంగుటూరు గ్రామంలో పారువేట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం సాయంత్రం సతి సమేతంగా శ్రీ మదన గోపాల స్వామి, శ్రీ సోమేశ్వర స్వామి పారువేట లో







భాగంగా గ్రామం నడిబొడ్డులో ఈ ఉత్సవం ఎదురెదురుగా ఒకచోట చేరడంతో భక్తులు హరహర శివ శంభో అంటూ తన్మయత్వం పొందారు. ఈ ప్రాంతం అంతా జనసంద్రమైంది. మండల వైసీపీ యువ నాయకుడు ముడియం గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి పారువేట ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పారువేట ముందర మహిళల కోలాటం, మేళ తాళాలు, డప్పుల వాయిద్యాలు, స్వామి వార్ల వేషధారణతో సందడిగా మారింది. యువకులు కేరింతలు కొట్టారు. కాంతారసినిమా రేంజిలో వేషధారణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.వారు చేసిన నృత్యాలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గోన వెంకటసుబ్బారెడ్డి, ఈవో కె. రామచంద్ర చార్యులు, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, జయరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత తహసిల్దార్ స్మారకార్థం ఉచిత వైద్యశిబిరం



**పులివెందుల మేజర్ న్యూస్:** దేశంలో గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు మెరుగుపడాలని, గ్రామాలలో జీవిస్తున్న నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రు లకు వెళ్లి వైద్యం చేయించుకొనే పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు ఉండవు కనుక గ్రామీణ ప్రాంతా లకే వైద్యసేవలు తరలిరావాలని, ఆ సదుద్దేశంతోనే తన తండ్రి వేముల మండలం బెస్తవారిపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ తహసిల్దార్ స్వర్గీయ కుర్లివెంకటేష్ వర్ధంతి సందర్భంగా, తమ మానవీయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది, సంక్రాంతి పర్వదిన సందర్భంగా, బెస్తవారిపల్లె కుర్లివెంకటేష్ ధర్మ సత్రంలో గత 23 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఉచిత మెడికల్ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేస్తూ, మండల పరిధిలోని వ్యాధిగ్రస్తులకు ప్రాథమిక వైద్యపరీక్షలు చికిత్సలు, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని, ప్రజలందరూ ఈ వైద్యసేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవిద్య పట్ల అవగాహన పెంచుకొని, వ్యాధులకు దూరంగా ఉండాలని గుంటూరు మెడికల్ కళాశాల ప్రొఫెసర్ ప్రముఖ జనరల్ ఛాతీ వైద్యనిపుణులు డాక్టర్ కుర్లి శంకర్ పేర్కొన్నారు.విశ్రాంత తహసిల్దార్ కుర్లి వెంకటేష్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు బెస్తవారిపల్లె డాక్టర్ కుర్లి శంకర్ కోడలు, గుంటూరు మెడికల్ కళాశాలలో ఆప్తమాలజీ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ విజయలక్ష్మి తదితర వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి, వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. గత రెండు దశాబ్దాలకు పైగా సొంత ఊరిని, జన్మభూమిని మర్చిపోకుండా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న డాక్టర్ శంకర్ కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ వైద్యశిబిరంలో దాదాపు 200 మందికి పైగా రోగులు వైద్యచికిత్సలు పొందారు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వేములమండల వికలాంగుల సంఘం నాయకులు శివరామిరెడ్డి, దొండ్లవాగు లక్ష్మీనారాయణరెడ్డి, వైయస్సార్సీపి యూత్ లీడర్ ప్రదీప్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.లి



# స్మశాన వాటికకు దారి చూపించండి మహాప్రభో.. అంటున్న వరికుంట్ల ఎస్సీ కాలనీ ప్రజలు

**కాశినాయన,మేజర్‌న్యూస్:** శ్రీఅవ ధూత కాశినాయన మండలం లోని వరికుంట్ల గ్రామం ఎస్సి కాలనీకి చెందిన స్మశాన వాటికకు గత ప్రభుత్వం ఒక ఎకరా 40 సెంట్లు భూమి కేటాయించింది. కానీ స్మశానానికి పోయందుకు దారి లేదు. పొలాల్లోంచి పోతుంటే ఆ ప్రాంత రైతులు ఆటంకం కల్గిస్తున్నారు, చాలా సార్లు రైతులతో గొడవలు పడ్డం కూడా జరిగిందని దళితులు వాపోతున్నారు. స్మశానానికి వెళ్లేందుకు మార్గాన్ని చూపించమని ఎమ్మార్వోకు, ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకుపోవడం జరిగిందని, అయినప్పటికీ మా సమస్యకు పరిష్కారం దొరకలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్మశానం చుట్టూ ప్రహరీ, మంచినీళ్ల బోరు కూడా ఏర్పాటు చేయాలని, మా సమస్యలు తీర్చాలని దళిత నాయకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# పేద ప్రజలకు చీరలు పంపిణి

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :**అన్నమయ్య జిల్ల రైల్వేకోడూరు నియోజక వర్గంలో ఒబులవారి పల్లె మండలము పరిధిలో ఉన్న మంగపేట కాపుపల్లి గ్రామానికి చెందిన గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ మరియు చిత్తురు జిల్లా జెసియస్ కో ఆర్డినేటర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కనుమ పండుగ రోజు పురస్కరించుకొని మంగపేట చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన వందలాది మంది ప్రజలకు చీరలు పంచడం జరిగింది అనతరం మంగపేట మహిళలు మాట్లాడుతూ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆడపడుచులకు అక్క చెల్లెళ్ల కు వందలాది మందికి పండుగ రోజు శుభాకంక్షలు తెలుపుతూ వందలాది మందికి చీరలు పంచడం మాకు ఎంతో ఆనందంగా పలువురు గ్రామాల నుంచి వచ్చిన వందలాది మంది మహిళలు అన్నారు అంతే కాకుండా అన్ని విధాలా కోటి దేవతలు వారి కుటుంసభ్యులు చల్లగా చూడాలని కోటి దేవతలను వేడుకొన్నారు ఈ కార్యక్రమంలో పోలి కృష్ణా రెడ్డి గజ్జల శ్రీనివాసులు రెడ్డి తల్లెం వెంకట సుబ్బా రెడ్డి తల్లెం రామ చంద్రరెడ్డి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.







# దివ్యాంగులకు స్వెటర్స్ వితరణ

**-మానవతామూర్తి రామచంద్రారెడ్డి చిరస్మరణీయుడు**
**-వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి**

**పులివెందుల మేజర్ న్యూస్:** ఉల్లిగడ్డల వ్యాపారంలో మంచి వ్యాపారవేత్తగా పేరుగడించి, మనసున్నమంచి వ్యక్తిగా, సేవాతత్ప రుడిగా, సమాజంలో నిరుపేదలకు, దైవసేవాకార్యక్రమాలకు తన మంతు సహాయసహకారాలు అందిస్తూ, పట్టణంలో అందరికీ సుపరిచితుడైన రామచంద్రారెడ్డి, రెండేళ్ల క్రితమే గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరి, వారి ఆశీస్సులతో ఆ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉన్నతస్థాయికి ఎదగాలని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. తొండూరు మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన ఓబులరెడ్డి రామచంద్రారెడ్డి ద్వితీయవర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారుడు ఓబుల్ రెడ్డి సాయిభరత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో వారి బంధుమిత్రులు, దివ్యాంగులు స్వర్గీయ రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం వారికుమారుడు సాయి 20 మంది దివ్యాంగులకు చలికాలంలో ఉపకరించే స్వెటర్స్, చలి కోట్లు వితరణంగా అందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డిరఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, వైయస్సార్సీపి యూత్ లీడర్ ప్రదీప్ రెడ్డి , పోరెడ్డి జస్వంత్ రెడ్డి (నానీ) చింతలజూటూరు గోవిందరెడ్డి, అజయ్ రెడ్డి, యోహాన్,మహి, కార్తీక్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ని కలిసిన పఠాన్ ఖాదర్ ఖాన్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని సంక్రాంతి పర్వదినాన్ని పరిష్కరించుకొని మంగళవారం మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఆయనకు సంక్రాంతి పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ పండుగ వేళ తన అభిమాన నాయకుడు నారా లోకేష్‌ని కలుసుకోవడం ఆనందం గా ఉందన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ను కలవడానికి పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు తరలిరావడంతో నారావారిపల్లెలో సందడి వాతావరణం నెలకొంది. భగవంతుడి దయ,ప్రజల ఆశీస్సులతో ఏపీలో త్వరలో జరుగబోవు ఎన్నికల్లో సైకిల్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని,తద్వారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక శ్రీరాములపేటలోని ఆయన కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి, కొత్తపల్లి వార్డు మెంబర్ హర్షవర్ధన్ రెడ్డి, ప్రొద్దుటూరు మైనారిటీ నాయకులు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా, కౌన్సిలర్ వి. మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్ షేక్ మునీర్, వెల్లాల భాస్కర్, తదితర నేతలు, కార్యకర్తలు, స్నేహితులు, బంధువులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో కలిసికేక్ కట్ చేశారు. అనంతరం కొత్తపల్లె సర్పంచ్, ఆయన ప్రజలతో కలిసి విచ్చేసి బాణసంచాలతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ తన 42వ జన్మదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విచ్చేసి తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇంత అభిమానం దక్కడానికి కారణమైన సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డికి విధేయునిగా వుంటానని వివరించారు. అనంతరం కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తనకు బాల్య మిత్రుడని తెలిపారు. ఆయన జన్మదినం సందర్భంగా తాను, సర్పంచ్ శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, కొత్తపల్లి వార్డు మెంబర్ హర్షవర్ధన్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపామన్నారు. కాగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా కొర్రపాడు రోడ్డు లోని కొనిరెడ్డి క్యాంటీన్ నందు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు వేడుకగా నిర్వహించామన్నారు. అన్నదానం నిర్వహించడం ఆనందకపమన్నారు. రానున్న ఎన్నికలలో సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ గెలుపుకు కృషి చేస్తామని వివరించారు.

# అంగరంగా వైభవంగా కనుమ పండుగ

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద్దమండ్యం మండలంలోని ప్రజలు సోమవారం సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు, ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించుకోగా మంగళవారం కనుమ పండుగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తమ పశువులను శుభ్రపరిచి అందంగా అలంకరించి పూజలు నిర్వహించి ఏడాది పొడవునా తన ఆర్థిక పరిపుష్టికి సహకరించిన గోమాతలకు పండిన పలు రకాల పంటలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పశువులను గ్రామాలలో ఊరేగింపు జరిపి చిట్లాకుప్ప వద్దకు తీసుకెళ్లి దాని చుట్టూ ప్రదక్షిణలు చేయించి కాటమరాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించి రాబోయే రోజుల్లో పాడిపంటలతో బాటు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. పండగ సందర్భంగా పలు రకాల పిండి వంటలు వండుకొని పేదలకు దానధర్మాలు నిర్వహించారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.పండుగ సందర్భంగా మల్లయ్య కొండ శివాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. అదే విధంగా ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ముఖ్యమంత్రిని కలసిన జడ్పీచైర్మెన్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియమించినందుకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియ జేసిన జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మంగళవారం కడప ఎయిర్‌పోర్ట్‌లో కలసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

### - సాంప్రదాయ పద్ధతిలో పండుగ...





**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట మండలంలో భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. సుదూర ప్రాంతాల నుంచి బంధువులు గ్రామాలకు రావడంతో పల్లెలన్నీ కిక్కిరిసాయి. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ళ ముందు రంగుల ముగ్గులు వేశారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు ప్రత్యేకంగా అలంకరించి, గ్రామాల్లో పశువులను తిప్పారు. మకర సంక్రాంతి పండగను పురస్కరించుకొని బి.కొత్తకోట నగర పంచాయతీలో వెలసి ఉన్న శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు బాబాకు విశేష అలంకరణ చేశారు. భక్తులకు సాయిబాబా అలంకరణ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బి. కొత్తకోటలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి క్లబ్, వనితక్లబ్ ఆధ్వర్యంలో 100 మంది పిల్లలకు బోటికలు పోసి పిల్లలను దీవించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు, వాసవి క్లబ్, వనితా క్లబ్ సభ్యులు, షిర్డీ సాయిబాబా కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రేక్షకులనుఆకట్టుకున్న శ్రీకృష్ణ తులాభార నాటకం



**పులివెందుల మేజర్ న్యూస్:** శ్రీకృష్ణతులాభారం నాటకప్రదర్శన ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. సురభి నాటకోత్సవంలో భాగంగా నాలుగవ రోజు మంగళవారం పులివెందుల పట్టణంలోని గరండాల రివర్ ఫ్రంట్ (రాణి తోపు)లో శ్రీకృష్ణ తులాభారం నాటక ప్రదర్శన నిర్వహించారు. ముందుగా చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ వీవీ నరసింహారెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ , కౌన్సిలర్ పార్నపల్లికిషోర్ లు గణనాధునికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు.అలాగే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగాసంక్రాంతిసంబరాల సందర్భంగా నాలుగవరోజు ప్రదర్శించిన శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని పుర, ప్రజలు తిలకిస్తూ ఆనందించారు. కార్యక్రమంలో, కోడి రమణ, రాజశేఖర్ రెడ్డి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని పట్టణ ట్రాఫిక్ సిఐ యుగంధర్ అన్నారు. ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 14 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని ప్రమాద రహిత సంస్థగా నిలపడంలో డ్రైవర్లు ప్రధాన పాత్ర పోషించాలని కోరారు.









## ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. సంక్రాంతి సంబరాలు

**పులివెందుల' మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణం వాసవి కాలనీలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా తీర్చిదిద్దిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే పాల పొంగు కార్యక్రమం ఆకట్టుకుంది.అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కోలాటం అందరిని అలరించింది. ఇక చివరిగా పారువేట ఉత్సవం కూడా ప్రత్యేక ఆకర్షణగా గెలిచింది. మొత్తం మీద సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా, వైభవంగా, కోలాహలంగా సాగిపోయాయి. కార్యక్రమంలో మిట్ట శ్రీహరి మిట్ట కరుణాకర్ మిట్ట రామ్మోహన్ రావు మిట్ట వెంకటసుబ్బయ్య మిట్ట వెంకటేశ్వ ప్రసాద్ రెండవ వార్డ్ కౌన్సిలర్ మిట్ట గంగా లక్ష్మి దొంతు రవిశంకర్ పుల్లగూర సుధాకర్ కొప్పరపు రమణ పుల్లగూర బాబు సుంకు రామచంద్ర రవిచంద్ర రామ్సన్ దిండుకుతే నాగభూషణం దిండుకుర్తి రాజేష్ దొంతు పుల్లయ్య గంగరాజు ఆలయ కమిటీ దొంతు మురళి ఆలయ అర్చకులు వేణుగోపాల ఆచార్యులు పాల్గొన్నారు.

## కొండపేట పెన్నానదిలో ఘనంగా ఉమామహేశ్వర పార్వేట ఉత్సవం







**చెన్నూరు మేజర్ న్యూస్:**మండల పరిధిలోని కొండపేట పెన్నా నదిలో మంగళవారం సాయంత్రం కనుమ పండుగను పురస్కరించుకొని ఉమామహేశ్వర పర్వేటు ఉత్సవం ఉత్సవ నిర్వాహ కులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కొండపేట గ్రామంలో ఉన్న ఉమామహేశ్వర స్వామి( శివాలయం)ఉత్సవ విగ్రహాలను నంది వాహనంపై ఊరేగింపుగా కొండపేట పెన్నానది వద్దకు తీసుకు వచ్చారు.వందలాదిమంది భక్తులు ఉమామహేశ్వర స్వామి లను దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.రెండు గంటల పాటు పెన్నా నదిలో భక్తుల దర్శనార్థం కమిటీ నిర్వాహకులు స్వామి వారిని ఉంచారు.చెక్కభజన ఏర్పాటు చేశారు.చెన్నూరు గ్రామంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.అనంతరం ఉమామహేశ్వర్లను ఊరేగింపుగా కొండపేట పురవీధుల గుండా నిర్వహించారు.కొండపేట పెన్నా నదిలో పార్వేట ఉత్సవంలో భాగంగా తిరుణాలత్సవం నిర్వహించారు.స్థానిక పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బారిబందోబస్తు నిర్వహించారు. కనుమ పండుగ పురస్కరించుకొని చెన్నూరు కొండపేట వివిధ గ్రామాలకు చెందిన మహిళలు గొబ్బెమ్మలతో వివిధ నృత్యాలు చేసుకుంటూ పెన్నా నది వరకు వెళ్లి గొబ్బెమ్మలను పెన్నా నదిలో నిమగ్నం చేశారు.ఇస్కాన్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు ప్రసాదం పంచారు. ఈ కార్యక్రమంలో పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశీభట్ల సాయినాధశర్మ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సాయినాథ శర్మను ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ బాణాసంచా పేలుస్తూ ఆహ్వానించి శాలువాలతో పూలదండలతో ఘనంగా కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మను ఆలయ ధర్మకర్త వేణుగోపాల్ రెడ్డి సత్కరించడం జరిగింది.అలాగే ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలలో భాగంగా కనుమ నాడు చెన్నూరులో జరిగే పార్వేట విశిష్టతను గురించి వేద పండితులు ఆయనకు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను కలవడానికి కరాచలనం చేయడానికి పోటీపడ్డారు. కార్యనిర్వక నిర్వాహకులు,చెక్కభజన భజన బృందం కాశీభట్ల సాయినాథ శర్మనులతో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సాయినాథ్ శర్మ మహిళా అభిమానులు జింక రమాదేవి, శ్రీమతి జింక శ్రీలేఖ,కాంపల్లి రమ్యకృష్ణ,పెద్ద బుద్ధి సురేఖ,తుపాకుల విజయలక్ష్మి, తవ్వ సౌజన్య,తవ్వ కొండారెడ్డి, తుపాకుల జనార్దన్ రెడ్డి,మనోజ్ కుమార్,జింక సాగర్ బాబు,పెద్ద బుద్ధి వెంకట శివప్రసాద్,జింక సురేష్,చల్లా మాధవరెడ్డి సుధాకర్ రెడ్డి,వడ్డే రాజారెడ్డి, కనపర్తి రామ్మూర్తి రెడ్డి,చెంగా బ్రహ్మయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు ప్రజాతంత్ర రాజకీయ చర్చా వేదిక

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు పార్టీలకు అతీతంగా బిసి ప్రజాతంత్ర రాజకీయ చర్చా వేదిక నిర్వహిస్తున్నట్లు బిసి సమన్వయ కర్తలు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు జరిగే ఈ చర్చా వేదికలో ఎమ్మెల్యే ,ఎంపీ సీట్లను బిసిలకు కేటాయించాలని, రాజకీయ పరంగా బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిస్తారని వివరించారు. సభను విజయవంతం చేయాలని పిలునిచ్చారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, బిసి సమాఖ్య అధ్యక్షులు సోమా లక్ష్మి నరసయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు, సాహితీవేత్త జింకా సుబ్రమణ్యం, బిసి చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజ నేయులు, బిసి సమాఖ్య గౌరవ అధ్యక్షులు సందు శివనారా యణ, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు చల్లా రాజగో పాల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెన్నా సరళా దేవి, బిసి ప్రముఖ నాయకుడు పాణ్యం సుబ్బరాయుడు, సామజిక వేత్త మల్లెల భాస్కర్ పాల్గొంటారని తెలిపారు.

## 19న కమలాపురంలో రా.. కదలిరా... సభ

### - టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేపడుతున్న "తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా" కార్యక్రమంలో భాగంగా ఈనెల 19వ తేదీ కమలాపురంలో భారీ బహిరంగసభ నిర్వహిం చనున్నామని టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని అన్న క్యాంటీన్ నందు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 19న కమలాపురం లో రా.. కదలిరా... సభ కడప పార్లమెంటు స్థాయిలో జరుగుతున్నదని, ఈ సభకు మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కానున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో చలో కమలాపురం కార్యక్రమానికి, ప్రొద్దుటూరు నుంచి టీడీపీ తమ్ముళ్ళు భారీగా తరలి వచ్చి, "రా.. కదలిరా" భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియర్, రాజుపాలెం మాజీ మండల ప్రెసిడెంట్ మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 23, 24 వార్డ్ ఇంచార్జి, టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాష, టీడీపీ నాయకులు చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో కూన ఈశ్వర్ రెడ్డి ఆదర్శం

## సాయినాథ్ శర్మ చేతుల మీదుగా నిత్యవసర సరుకుల పంపిణీ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** నిరుపేదలు అభాగ్యులకు సేవ చేసేందుకు ముందుకు వచ్చిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి దాతృత్వం ఆదర్శమని పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా కమలాపురం పట్టణంలో అభాగ్యులు పేద కుటుంబాలకు సాయినాథ్ శర్మ చేతుల మీదుగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కూన ఈశ్వర్ రెడ్డి తల్లి గారైన కూన మల్లమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణంతో పేదలను ఆదుకోవాలని అన్నారు. సమాజానికి సేవ చేయడం భగవంతునికి కృపకు పాత్రులు కావడమే అన్నారు. ఏదో ఒక రూపంలో పేదలకు సహాయాన్ని ఈశ్వర్ రెడ్డి అందిస్తున్నారన్నారు. చారిటబుల్ ట్రస్ట్‌ద్వారామరిన్నిసేవాకార్యక్రమాలు నిర్వహించాల న్నారు. పండగ పర్వదినాన అందరూ సంతోషంగా గడపాలని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కూన ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు నిత్యవసర సరుకులు అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తన చేతనంత సహాయాన్ని ప్రజలకు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. సాయినాథ్ శర్మ లాంటి గొప్ప వ్యక్తి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పేద ప్రజలకు అందించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆయన ఎన్నో ప్రజలకు అందించిన ఘనత ఉందన్నారు,ఈప్రాంతంలో సాయినాథ్ శర్మ అంటే తెలియని వారు ఉండరన్నారు, పేద కుటుంబాలకు స్ఫూర్తి దాత అన్నారు, పదిమందికి తోడ్పాటు ను అందించడంలో ఉండే తృప్తి మరి ఎక్కడ దొరకదు అన్నారు. అభాగ్యుల జీవితం ఎంతో దుర్లభంగా ఉంటుందని వారిని ప్రేమతో పలకరించి అక్కున చేర్చుకోవాలని అన్నారు. వారికి నేనున్నానంటూ భరోసా కల్పించాలన్నారు. ఈ సేవ కార్యక్రమాలు మరింతముందుకుతీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# పిట్టుగుంట గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన ముగ్గుల పోటీలు





**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం పిట్టుగుంట గ్రామంలో రంపాడు గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ ఉమ్మడి రెడ్డి జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి ముత్తు మూల ఝాన్సీ లక్ష్మి 3116 రెండవ బహుమతి ముతుముల శ్రావణి 2116 మూడవ బహుమతి ముతుమూల ప్రణవి 1116 ఈ ముగ్గురు విజేతలుగా నిలిచి బహుమానాన్ని అందుకొనడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి సెలెక్ట్ కమిటీగా ఉన్నటువంటి పెల్లి మరి గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ అయిన కొండ రమణమ్మ ఈ ముగ్గుల పోటీలో మరెందరో పాల్గొన్నప్పటికీ వారువేసినముగ్గులనుపరిశీలించివీరినైపుణ్యాలను గ్రహించి మూడు దశలుగా బహుమతులను సెలెక్ట్ చేయగా ఆ గ్రామంలో ఉన్నటువంటి గ్రామ పెద్దలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ బహుమానాలను బహుకరించడం జరిగింది.

# ఇచ్చిన హామీలు అమలు చేయని అసమర్థ సీఎం జగన్



సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని అసమర్ధత ముఖ్యమంత్రిగా నిలిచిపోయారని జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు సోమవారంనియోజకవర్గ పరిధిలోనిమైలవరంమండలం గొల్లపల్లి గ్రామంలో సోమవారం ఉదయం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి మోసం చేసిన జగన్ వైఖరిని ఎద్దేవ చేస్తూ జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఇంటింటికి ఓలిగలు(బచ్చాలు) పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో జగన్ మోహన్ రెడ్డిని కలిసిన ఈ ప్రాంత బాధితులతో జగన్ రెడ్డి మాట్లాడుతూ, భారతి సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ఆ ప్రాంత బాధితులకు ఎకరాకు రూ.2 లక్షలు పెంచి న్యాయం చేశామని 2016 పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎకరాకు రూ.4 లక్షలు ఇస్తామని అలా చేస్తేనే ఎన్నో ఏళ్ల ఈ ప్రాంత ప్రజల నిరీక్షణకు,త్యాగానికి న్యాయం జరుగుతుందని వారిని నమ్మించి ఓట్లు వేయించుకుని మోసం చేసి నేడు అధికారంలోకి వచ్చాక అటు వైపు తొంగి చూడలేదు అన్నారు.2016 సమయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో రైతులను రెచ్చగొడుతూ వ్యాఖ్యలు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే నేడు బాధితులకు ముఖం చాటేసి తిరుగుతున్నారు తప్ప ముఖ్యమంత్రిని అడిగి సమస్య పరిష్కరించే ధైర్యం కానీ,చిత్తశుద్ధి కానీ ఈ ఎమ్మెల్యేకి లేదన్నారు. ఆరోజు జగన్ రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చిన నాయకులు ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తున్నారే కానీ నేడు ఈ ప్రాంత బాధితుల సమస్యలను ఎమ్మెల్యే,ఎంపీ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఒక్క ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ విషయమే కాదు గండికోట ముంపు బాధితులు,రాజోలి ముంపు బాధితులు, ఆర్‌టిపిపి ఉద్యోగులు, స్టీల్ ప్లాంట్ నిర్మాణం ఇలా ఎన్నో అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డి తీరును నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా గెలిపించాలని అప్పుడే రాష్ట్రంతో పాటు మన నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ నరసింహులు, మైలవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాపిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సూర్య పెద్దిరాజు, దేవగుడియూత్, నవనీశ్వర్ రెడ్డి,రాయల్ కిరణ్,జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మల్లికార్జున, రామ్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి,నీలకంఠారెడ్డి,సుధీర్,నరేష్, ఓబయ్య, రామకృష్ణ,అంకాల్,గంగాధర్,పాము లేటి, బ్యాంకు నరసింహులు,మహేష్, సుబ్బాఆంజనేయులు, మహేష్,జీవాంజనేయులు,సూరి, చంద్రశేఖర్ రెడ్డి, రామ్ పెద్దిరెడ్డి, గురువయ్య, ఓబులేసు, బాలరాజు, ఈడిగకృష్ణయ్య,గురువయ్య, హరి, సూర్యుడు, రవి, రాజారెడ్డి,తెలుగుదేశంపార్టీనాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు



ప్రజలకు ఓలిగలను పంపిణీ చేస్తున్న భూపేష్ రెడ్డి

# ఎంపీకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్...



ఎంపీకి పుష్పగుచ్చం అందజేస్తున్న సర్పంచ్..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండ లంలోని కోనేటివారి పల్లి పంచాయతీ సర్పంచ్ కే జయచంద్ర కుమార్ సోమవారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీకి సర్పంచ్ వివరించారు. వచ్చే ఎన్నికలు దృష్టిలో ఉంచుకొనిపార్టీ కోసం కష్టపడి మళ్లీ మన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపినట్లు సర్పంచ్ జయచంద్ర కుమార్ అన్నారు.

# ఉమ్మడి కడప జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా కనుమ పండుగ

**నందలూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని చేయ్యేరు నదిలో కనుమ పండుగను పురస్కరించుకొని ఉమ్మడి కడపజిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో గుండు మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో బండి పోటీలు మరియు డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఎద్దుల బండి పోటీలను ప్రారంభించి గెలిచిన వాళ్లకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమాలను వీక్షిండానికి పెద్ద ఎత్తున జనాలు తరలి రావటంతో చేయ్యేరు నది అంత జనసంద్రమైంది. చిన్న పిల్లలు పతంగులను ఎగురవేస్తు సంతోషంగా పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో నందలూరు జడ్పిటిసి ఉషా గడికోట వెంకట సుబ్బారెడ్డి , నల్ల తిమ్మాయిపల్లి సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ త్రినాథ్ , సౌమ్య నాథా స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బుపార్టీనాయకులుఆనాలమధు,మధురాజు,అరిగెలబ్రదర్స్ హరి, రామ కృష్ణ,గుండు గోపాల్ రెడ్డి,గుండు సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన సురేంద్ర యాదవ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నారావారిపల్లెలో సోమవారం రాత్రి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా అధినేతకు పుష్పగుచ్చం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన తన అభిమాన నాయకుడు చంద్రబాబును కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఏడాది నారావారిపల్లెలో కుటుంబసమేతంగా చంద్రబాబునాయుడుసంక్రాంతి పర్వదినాన్ని ఆనవా యితీ అన్నారు. ఈ సంక్రాంతి టిడిపి శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపు తుందని,ఇదే స్ఫూర్తితో త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఘన విజయమే లక్ష్యంగా పనిచేయాలని,తద్వారా చంద్రబాబు నాయుడుని మరోసారి ముఖ్య మంత్రిగా చూడాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగాచంద్రబాబు నాయుడుని కలవడానికి వచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలను ఎంతో ఆప్యాయంగా పలకరించాలని ఆయన వెల్లడించారు.

# మన మద్దతు ఆకేపాటి కే తెలపాలి

## మీడియా సమావేశంలో సీతంపేట వైసిపి నాయకుడు వెంకట్ రాజు

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** రాజంపేట మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి 2024 లో వైఎస్ఆర్సిపి టికెట్ రావడంతో సంతోషిస్తున్నామని సీతంపేటకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు వెంకటరాజు అన్నారు. సీతంపేటలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి తరఫున పోటీ చేసే ఆకేపాటి అమర్నాథరెడ్డికి తోడుగా ఉంటూ ఆయనకే మన మద్దతు తెలపాలంటూ వివరించారు. పేదల పాలిట పెన్నిధి అందరికీఆప్తమిత్రుడు మంచి నాయకుడు మన అమరన్న అని ఆయన కొనియాడారు. అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలకు వెంకటరాజు సంక్రాంత్రి శుభాకాంక్షలుతెలిపారు. ఆయనతోపాటుకార్యకర్తలువైసిపి అభిమానులు ధర్మారెడ్డి యాసీనుబాబా దర్బార్ మౌలాలి బుడన్ అబ్దుల్లా మీరా అల్లావుద్దీన్ ఖాదరవల్లి రహమతుల్లాముబారక్ భాష సాయి పీర్ ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు



# ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు రాటకొండ బాబు రెడ్డి

– కొనియాడిన తెలుగుదేశం పార్టీ నాయకులు





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గంలో నమ్మకానికి,అభివృద్ధికి రాటకొండ కుటుంబం ఆదర్శంగా నిలిచిందని పలువురు టిడిపి నాయకులు కితాబుచ్చారు. మంగళవారం స్థానిక మధుసూదన థియేటర్ నందు స్వర్గీయ రాటకొండ రంగారెడ్డి తనయుడు,స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే రాటకొండ సాగర్ రెడ్డి సోదరుడు సీనియర్ టిడిపి నాయకులు రాటకొండ బాబురెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించే సీనియర్ టిడిపి నాయకులు రాటకొండ బాబురెడ్డి జన్మదిన వేడుకలకు నియోజక వర్గంలోని అన్ని మండలాలు నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాటకొండ హర్షవర్ధన్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. బాబురెడ్డి పుట్టినరోజు సంద ర్భంగా నాయకులు పూల మాలలు,శాలువాలు,పుష్ప గుచ్ఛాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమిపిస్తున్న వేళ బాబు రెడ్డి పుట్టినరోజు వేడుకలకు గ్రూపు రాజకీయాలకు అతీతంగా వచ్చిన అభిమానులు,నాయకులు మధ్య గతం మరియు వర్తమాన రాజకీయ పరిస్థితులపై ఆసక్తికరమైన సం భాషణ జరిగింది. ఈ సందర్భంగా రాటకొండ బాబురెడ్డి మాట్లాడుతూ తనపైన,తమ కుటుంబం పైన పార్టీ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు చూపుతున్నఅభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆదరాభి మానాలు ఇలాగే అందిస్తూ అండగా ఉండాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్య క్షులు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్, ఎస్.ఏ.మస్తాన్‌తో పాటు పలువురు నాయకులు మాట్లా డుతూ రాటకొండ కుటుంబంలో బాబు రెడ్డి సోదరుడు సాగర్ రెడ్డి ఆయన సతీమణి శోభమ్మ ఎమ్మెల్యేలుగా నియోజకవర్గం అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి చేసిన సేవలను కొనియాడారు. బాబు రెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో,ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాటకొండ శోభమ్మ, జ్ఞానాంబికా విద్య సంస్థల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్,సిద్ధారెడ్డి రాటకొండ మధు బాబు,ము సలికుంట నాగయ్య,పూల మురళిలతోపాటు కుటుంబ సభ్యులు రాటకొండ హర్షవర్ధన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, సుమన్ చౌదరి,డాక్టర్ విజయ్ కృష్ణ,రంగా రెడ్డి పెద్దఎత్తున పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ధ్వజారెడ్డికి కనుమ పండుగ పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మంగళవారం కనుమ పండుగను పురస్కరించుకునిఉపమండలాధ్యక్షుడురామిరెడ్డిధ్వజారెడ్డినిమర్యాద పూర్వ కంగా కలిసిన వైసీపీ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పూల మాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు రామకృష్ణ,నాయినిహరికృష్ణారెడ్డి, మణి ,సుబ్బయ్య , గోపి, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజుసుబ్రహ్మణ్యంరాజు,కెరమణారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి భూపేష్ రెడ్డి



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో, మంగళవారం పట్టణంలోని తెలు గుదేశం పార్టీ కార్యాలయం నందు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బ రామిరెడ్డి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూశుక్రవారం19న మధ్యాహ్నం ఒంటిగంటకు నారా చంద్రబాబు నాయుడు జరగబోయే "రా కదలి రా" బహిరంగసభకు పెద్దఎత్తునతెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని జయ ప్రదంచేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జయ రామిరెడ్డి,మండలంలోని పలు గ్రామనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారి పల్లి మండలం పెద్ద ఓరంపాడు పంచాయితీ లింగురెడ్డి పల్లి గ్రామానికి చెందిన ముద్దపోలు సుబ్రమణ్యం కుమారుడు ముద్దపోలు గణేష్ డిగ్రీ ప్రధమ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం గణేష్ కు కాలేజీ ఫీజుకు సహాయంగా 30 వేల రూపాయల చెక్కు ద్వారా ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత సతీమణి ముక్కా వరలక్ష్మి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కావారిపల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్, సాలవ రమణ రాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందించిన కూన ఈశ్వర్ రెడ్డి..



విజేతలకు బహుమతులు అందిస్తున్న కూన ఈశ్వర్ రెడ్డి..



**వల్లూరు మేజర్ న్యూస్ :** పల్లెటూరు అలరించేలా అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు, వల్లూరు మండలం బీచువారిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి పండగ, గ్రామ పెద్దలు గ్రామస్తులు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు, పల్లెటూరు తిలకించేలా శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ, కబడ్డీ పోటీలు నిర్వహించారు, ముగ్గుల పోటీలలో మహిళలు ఆనందంగా పాల్గొన్నారు, కబడ్డీ పోటీలుయువత ఉత్సాహంగా ఆడారు, చంద్రశేఖర్ రెడ్డి, కుమారుడు గంగ ప్రసాద్ రెడ్డి సహకారంతో ఆటల్లో గెలుపొందిన వారికి బహుమానాలు అందించిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగువారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి సిటీలలో చేసే జాబ్ లేదా పనులకు సెలవులు పెట్టుకొని సొంత గ్రామాలు అయిన పల్లెటూర్లకు వచ్చి, కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి మన సంస్కృతి సంప్రదాయమైన బట్టలు వేసుకుని గ్రామాల్లోని వీధి వీధులు తిలకించేలా ముగ్గుల పోటీలు,రంగోలిచెక్కభజన,కోలాటం, గాలి పటాలు ఎగరవేయడం,ఉట్టికొట్టడం, అలాగే హరి దాసుల కీర్తనలు జరుపుకుంటారు ఆనం దంగా అన్నారు, పల్లెటూరు రోడ్లన్నీ ముగ్గులతో మునిగిఅలరిస్తాయి అన్నారు,పనులన్నీపక్కనపెట్టిపిల్లాపాపలతో కుటు ంబ సభ్యులు, బంధుమిత్రుల అందరితో కలిసి పల్లెటూరులోనే మూడు రోజులు కడిపి అంగరంగ వైభవంగా జరుపుకునేది భోగి, కనుమ, సంక్రాంతి అని అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అన్నారు..

## రోడ్డు భద్రత వారోత్సవాలను జయప్రదం చేయండి



రోడ్డు భద్రత వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఆర్టీసీ డిఎం ప్రవీణ్ కుమార్

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రతా మాసోత్సవాలు15.01.2024 నుండి 1402. 2024 ప్రారంభోత్సవ సందర్భంగా జమ్మల మడుగు డిపో నందు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఆరంభ సభ ఏర్పాటు చేసి డిపో మేనేజర్ పి.వి. ప్రవీణ్ డిపో సిబ్బందికి ప్రమాద నివారణ కు సూచనలు మరియు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యము సేవించి డ్యూటికి హాజరు కారాదని, రోడ్డు సిగ్నల్స్ అను సరిస్తూ బస్సులు నడపాలని డ్రైవర్లకు అవగాహన కల్పిం చడమైనది. ఈ సభకు ముఖ్య అతిధిగా వచ్చిన జమ్మలముడుగు టౌన్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ శ్రీ అబ్దుల్‌ఖాదర్ మాట్లా డుతూ ప్రస్తుతము రోడ్డు ట్రాఫిక్ చాలా పెరిగినది కావున ప్రతి ఒక్కరూ రోడ్డు సిగ్నల్స్ అనుసరించి వాహనాలు నడపవలేను అని తేలియ జేయడము జరిగినది. ఈ సభ కు అసిస్టెంట్ మేనే జర్, గ్యారేజి ఎ.యం యఫ్ డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజి సిబ్బంది పాల్గొ నడం జరిగినది. రోడ్డు భద్రతా మాసోత్సవాలు 15.01.2024 నుండి 1402.2024 ప్రారం భోత్సవ సందర్భంగా జమ్మలమడుగు డిపో నందు డిపో మేనేజర్ గారి ఆధ్వర్యంలో ఆరంభ సభ ఏర్పాటు చేసి డిపో మేనేజర్ పి.వి. ప్రవీణ్ డిపో సిబ్బందికి ప్రమాద నివారణ కు సూచనలు సెల్ ఫోన్‌మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యము సేవించి డ్యూటికి హాజరు కారాదని, రోడ్డు సిగ్నల్స్ అనుసరిస్తూ బస్సులు నడపాలని డ్రైవర్లకు అవగాహన కల్పిం చడమైనది. ఈ సభకు ముఖ్య అతిధిగావచ్చినజమ్మలముడుగు టౌన్ పోలీసుహెడ్ కానిస్టేబుల్‌శ్రీఅబ్దుల్‌ఖాదర్‌మాట్లాడుతూ ప్రస్తుత ము రోడ్డు ట్రాఫిక్ చాలా పెరిగినది కావున ప్రతి ఒక్కరూరోడ్డుసిగ్నల్స్అనుసరించివాహనాలు నడప వలేను అని తేలియజేయడము జరిగినది. ఈ సభ కుఅసిస్టెంట్‌మేనేజర్,గ్యారేజిఎ.యంయఫ్ డ్రైవ ర్లు,కండక్టర్లు,గ్యారేజిసిబ్బందిపాల్గొనడం జరిగినది.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి



క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేస్తున్న సుగవాసి ప్రసాద్

**రాయచోటి, మేజర్ న్యూస్:** క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగు తుందని టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం రోజురాయచోటి మండలం అబ్బవరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందుకూరుపల్లెలో మంగళవారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని,అందరూ స్నేహభావంతో,ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్ ను ప్రశాంత వాతావరణంలో జరిపించినందుకు ఆయన కార్యనిర్వహకలను అభినందించారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని, క్రీడాకారుల మధ్య స్నేహ భావం కూడా పెంపొందుతుందని చెప్పారు. ఈ క్రీడా పోటీలలో విజేతలకు విన్నర్స్ అంజి టీమ్ కు రూ.20 వేలు, రన్నర్స్ నక్కవాండ్లపల్లె టీమ్ కు రూ.10 వేలు చొప్పున నగదు బహుమతులు ప్రదానంచేశారు. ఈకార్యక్రమంలో రవీంద్ర నాయు డు,బాలకృష్ణ నాయుడు, మేస్త్రిరమణ, అంజి, సురేష్,బాలాజీ,గురప్ప తదితరులు పాల్గొన్నారు.



టిడిపి నేత ప్రసాద్ బాబు సన్మానిస్తున్న క్రీడాకారులు

# వైకాపా విముక్త ఏపీనే టిడిపి - జనసేన కూటమి లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే,తెదేపా నాయకులు షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైకాపా విముక్త ఏపీనే టిడిపి – జనసేన కూటమి లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే,తెదేపా నాయకులు షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బెంగళూరు బస్టాండు నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు హెూదాలో పాదయాత్ర పేరుతో అబద్ధపు హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చాక తన చేతకాని విధానాలతో రాష్ట్ర అభివృద్ధి 25 సంవత్సరాలు వెనుకబడిందని ఆయన విమర్శలు గుప్పించారు.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక తీవ్రంగా నష్టపో యారని, అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నా రని ఆరోపించారు.జగన్మోహన్‌రెడ్డికిపాలనచేతకాక అరాచకాలకు పాల్పడుతూ రాష్ట్రం వెనుక బాటుతనానికి కారుకులయ్యారని విమర్శించారు. తాను చేస్తున్న దుర్మార్గాలను భరించలేక అధికార పార్టీ చెందిన 40 మంది ఎమ్మెల్యేలు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేసేందుకు తెలుగు దేశంలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రజలకు వైకాపా అరాచక పాలన నుండి విముక్తి కల్పించేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కలిసి చంద్రబాబు కార్యాచరణ చేపట్టడం శుభ పరిణామమన్నారు.ఏపీ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రజలు మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర తెలుగు రైతు నాయకులు బాలు స్వామి, నవీన్ చౌదరి,నాగూర్ వలి,నాదెళ్ళ శివప్రసాద్, కమలా మర్రి కృష్ణ,ప్రవీణ్,రెడ్డి రాయల్, బాలమాలి శేఖర్, షంషీర్,రఘునాథ్ నాయుడు, అక్కులప్ప, నిమ్మనపల్లి జయన్న, నాగమణి, సీన,ఈశ్వరమ్మ, హరి, హసీనా,రసూల్,ఇంతియాజ్, జబి,షమీవుల్లా పెద్ద సంఖ్యలోతెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి కార్యాలయాన్ని ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఎస్ఎస్ మాల్ ఎదురుగా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి వ్యక్తిగత కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, కొత్తపల్లి సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, సీఎం జగన్ మోహన్ రెడ్డి కి విధేయులై, పార్టీ గెలుపుకు కృషి చేస్తామని వివరించారు.

## జనసేన జండా ఆవిష్కరణ...



జనసేన జెండా ఆవిష్కరణ చేస్తున్న నాయకులు..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పెద్దతిప్పసముద్రం మండలం కందుకూరు గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ పిటిఎం మండల అధ్యక్షులు శంకర్ ,నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు పడుతున్న సమస్యలు గురించి అధిస్థానం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం చేస్తాం అన్నారు. త్వరలో నియోజక వర్గంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పి ఏ సి చైర్మన్ నాదెళ్ల మనోహర్ పర్యటించే లాగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మై ఫోర్స్ మహేష్ మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, జిల్లా జాయింట్ సెక్రెటరీ షాకీర్‌ఎంపీటీసీ అమర్ కార్తికేయ, తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షులు ఆనంద రెడ్డి,ఎక్స్ మార్కెట్ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, ఎక్స్ జడ్పిటిసి గూటం ఈశ్వరప్ప ,మండల ప్రధాన కార్యదర్శి అధికారి దేవేంద్ర, మండల యూత్ ప్రెసిడెంట్‌రమేష్ బాబు మండల ప్రధాన కార్యదర్శి శివానంద,గ్రామ యువత శివ, మహేష్, నగేష్, అనిల్, సూరి, హరి, మరియు ఎక్స్ ఎంపీటీసీ సూరి, నియోజకవర్గంలోని జనసేన పార్టీ మండల అధ్యక్షులు రామంజులు, శంకర,ప్రకాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు షోరూం సురేంద్ర, పూల శ్రీనివాసులు, హేమంత్ రాయల్, రెడ్డి సురేష్, అక్షర హరి ప్రసాద్, కోటప్ప, బావజన్, చింతల కిరణ్ ముద్దసాని నాగరాజు, పవర్ అఫ్ ద టీం అధ్యక్షులు గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు రామిశెట్టి నాగరాజు జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి



**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలములోని నీలకంఠరావు పేట మాజీ సర్పంచ్ జాకీర్ హుస్సేన్ అనారోగ్యంతో బాధపడుతు కడప పట్టణంలోని ప్రవేట్ హాస్పటల్ శస్త్ర చికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు స్థానిక నాయుకుల ద్వారా విషయము తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి నీలకంఠరావుపేటలోని జాకీర్ హుస్సేన్ స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం జాకీర్ హుస్సేన్ ని పరామర్శించి,ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్ రెడ్డి మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## కల్లూరు సుబ్బారెడ్డికి నివాళులర్పించిన పుత్త కృష్ణ చైతన్య రెడ్డి

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని బాలుగారిపల్లెకు చెందిన టిడిపి నాయకులు కల్లూరు మధుసూదన్ రెడ్డి తండ్రి కల్లూరు సుబ్బారెడ్డి స్వర్గస్తులైన విషయంతెలుసుకున్నారాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్‌పుత్త నర్సింహారెడ్డి తనయుడు కమలాపురం టిడిపి యువ నాయకులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి మంగళవారం మధుసూదన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన తండ్రికి నివాళులర్పించారు,అలాగేకుటుంబసభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దునిచెప్పారు.ఆయనతోపాటు వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాగా నాగేశ్వర్‌రెడ్డి,మండలకార్యనిర్వాహకార్యదర్శిరెడ్డప్పగారిరామచంద్రారెడ్డి,మామిళ్లచిన్నారెడ్డి,ఇసుకపల్లివెంకటసుబ్బారెడ్డిటిడిపినాయకులుకార్యకర్తలు ఉన్నారు..



## బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వై.ఎస్.జగన్ పాలన

### – వైకాపా మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనను కొనసాగిస్తున్నారని వైకాపా మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్.నిస్సార్ అహ్మద్ కితాబునిచ్చారు.మంగళవారం పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల అంబేద్కర్ విగ్రహానికి కౌన్సిలర్ కొండపల్లి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జడ్పిటిసి ఉదయ్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజా రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప గౌరవాన్ని కల్పిస్తూ విజయవాడలోని బిడబ్ల్యుడి మైదానం నందు 125 అడుగుల విగ్రహ ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు.ఈనెల 19వ తేదీన ఈ అంబేద్కర్ విగ్రహావిష్కరణ అత్యంత వైభవంగా జరుగనున్నదని,ఈ బృహత్కర కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అంతకుముందు నిస్సార్ అహమద్ కు 6వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముబీనా,కరీముల్లా,వైకాపా నాయకులు భువనేశ్వరి సత్య,సలీం వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ పీసీసీ చీఫ్‌గా వైయస్ షర్మిల నియమితులవడం ఆనందదాయకం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంచాల పుష్పరాజు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ఏపీ పీసీసీ చీఫ్‌గా వైయస్ షర్మిల నియమి తులవ్వడం పట్ల జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, నియోజకవర్గ కో–ఆర్డినేటర్ మంచాల పుష్పరాజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందుఆనందం వ్యక్తం చేశారు అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు వైయస్ షర్మిలమ్మ కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసు కున్నది. పార్టీకి పూర్వ వైభవం రానున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ నేతలుతెలిపారు.జమ్మలమడుగుకాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ పదముత్తం రాజేష్, బీసీనాయకుడుప్రవీణ్,సంజయ్,కార్మికసంఘంమెరుగు సుబ్బు లు పాల్గొన్నారు

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్‌లో బహుమతులు ప్రధానం



**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని చిత్తూరు గ్రామ పంచాయతీలో సంక్రాంతి పండగ పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ అబ్బవరం శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగాఈ టోర్నమెంట్ నందు భాను వండర్స్ 11 టీం విజేత గా నిలవగా టైగర్స్ 11 టీమ్ రన్నర్స్ గా నిలిచింది. ఈటోర్నమెంట్‌బహుమతి ప్రదాన వాస్తవానికి విచ్చేసిన గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి,సంగీత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ రామాంజినేయులు, నారా యణస్వామి చేతులు మీదుగా విజతలుకు ట్రోపిలు, బహుమతులు, అంద జేయడం జరిగింది. ఈ కార్క్రమానికి విజయవంతం చేసినందుకు చిట్లూరు గ్రామ ప్రజలకు , అర్గనేజరులుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన బోనాసి జాన్ బాబు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్ విక్టర్ ప్రసాద్‌ను కడప పట్టణంలో అన్న మయ్య జిల్లా వైయ స్సార్సిపి క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఇందులో భాగంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈనెల 19వ తేదీన భారత రత్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలి రావాలని అన్నమయ్య జిల్లాలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బలహీన వర్గాలకు తెలియచేయాలని చైర్మన్ విక్టర్ ప్రసాద్ సూచించినట్లు జాన్ బాబు తెలిపారు. అనంతరం గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 125 అడుగులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్క రిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల హక్కుల సాధికారతకు ప్రాధాన్యత నిస్తున్నారని వెల్లడిం చారు.కావున ఈ బృహత్తర కార్యక్రమానికి అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# అనుంపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయని చెప్పవచ్చు మండలంలో రాజకీయ నాయకులు ప్రజలు ప్రజా ప్రతినిధులు ప్రజలకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు, అనుంపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు భోగి పండుగ రోజున ప్రతి ఇంటి ముంగిట భోగి మంటలు వేయడం సుదూర ప్రాంతాల నుంచిసాఫ్ట్వేర్ ఇంజనీర్లు గ్రామానికి రావడం కొత్త అల్లుళ్లు ఇంటి ముంగిట ముంగిళ్ళు సంక్రాంతికి ప్రత్యేకత అని చెప్పవచ్చుగ్రామంలో ఒకరికి ఒకరు ఆప్యాయత అనురాగాలు కులమత బేధాలు అతీతంగా ఒకరికి ఒకరు కలిసిపోవడం గ్రామ ప్రత్యేకత తరువాత రోజు తమ ఇంటిలో కీర్తి చేసులైనపెద్దవారిని తలుసుకుంటూ వారికి దుస్తులు పెట్టుకోవడం ప్రతి ఇంటిలో గ్రామంలో జరుగుతుంది చివరి రోజు మూగజీవాలైన జంతువులకు పూజలు చేయడం మొత్తం పండగకే హైలైట్ గా నిలుస్తుంది గ్రామంలో ఉన్న ప్రతి గ్రామ దేవత దగ్గరికి చిన్న పెద్ద కుల మతాల కతీతంగా వందల మంది ప్రతి ఇంటి నుండి వచ్చి ప్రతి దేవత దగ్గరికి వెళ్లి కాయ కర్పూరం సమర్పిస్తారు గ్రామంలో ప్రజల ఐక్యతను చూస్తే ఇంకా కూడా గ్రామాలలో పెద్దవారికి ఇంతటి గౌరవాన్నిఇస్తున్నారాఅని ఆశ్చర్యం కలిగిస్తుంది మాకు గ్రామాలలో ఎన్ని సమస్యలు ఉన్నా రాజకీయ వైర్యాలు ఉన్న మా గ్రామ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయడం జరుగుతుందని ఆ గ్రామ యువకులు తెలియజేశారు సాయంత్రం వేళ అనగా రాత్రి 8 గంటల నుండి గొబ్బెమ్మను గ్రామంలో ఉన్న మహిళలు ప్రతిఒక్కరూపాల్గొనివైభవంగా పండుగ జరుపుకుంటారు కోలాట నృత్యాలతో గ్రామంలో సంక్రాంతి సంబరాలు సంబరాలు ఘనంగా జరిగాయి



# రచయిత బొమ్మిశెట్టికి చిత్రపటం బహుకరణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణానికి చెందిన రచయిత, హిస్టోరియన్ బొమ్మి శెట్టి రమేష్ కు తన ఛాయా చిత్రాన్ని చిత్రకారుడు కైపు బాలరాజు(బాలు) మం గళవారం రచయితనివాసంలో బహూకరణగా ఇచ్చినట్లు రచ యిత తెలిపారు.రచయితగా ,శాసన పరిశోధకుడిగా, చరిత్ర కారు డుగా పేరుపొందిన బొమ్మి శెట్టి రమేష్ ఛాయాచిత్రాన్నిగీసికనుమ పండుగ సందర్భంగా బాలు తనకు అందజేశారని రమేష్ వివరించారు. చరిత్రకు సంబంధించిన మరిన్ని ఛాయా చిత్రాలను వేస్తున్నట్లు బాలు తనకు చెప్పారని రచయిత తెలిపారు.చరిత్రను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని దానికోసంతన వంతుకృషిచేస్తున్నట్లురచయిత ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంటు

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వీరబల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న కీర్తిశేషులు గాలివీటి రామకృష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటు మంగళవారంతో అత్యంత ఘనంగా ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ ను రాజంపేట నియోజకవర్గం యువ నాయకుడు లివింగ్ డయాగ్నస్టిక్స్ డైరెక్టర్ వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో గెలుపొందిన ఆ మూడు వాళ్ళకు చెందిన టీంకు 50వేల 116 లు సెకండ్ ప్రైజ్ 30 వేలు రూపాయలను విజేతలకు అందజేశారు.అనంతరం లివింగ్ డయాగ్నస్టిక్ డైరెక్టర్ వివేకానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టోర్నమెంట్ వద్ద కేక్ కట్ చేసి అక్కడికి విచ్చేసిన క్రికెట్ క్రీడాకారులకు మరియు అభిమానులకు స్నేహితులకు బంధుమిత్రులకు పంచిపెట్టారు.అదే విధంగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్‌దిసిరీస్‌కు నగదు తో పాటు షీల్డ్ ను అందజేశారు. మండల నాయకులు వీరనాగిరెడ్డిధర్మారెడ్డి కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు పాల్గొన్నారు



# శ్రీ రాములవారి పార్వతి పార్వేట ఉత్సవం

## -ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు



దువ్వూరులో ఊరేగుతున్న కోదండ రాముడు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల సంక్రాంతి పండగ కు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు, విద్యార్థిని, విద్యార్థులు తమ గ్రామాలకు చేరుకున్నారు.అలాగే ఇంటి ఆడబిడ్డలు ,అల్లుళ్లు బంధువులతో మండలంలో సంక్రాంతి వేడుకలుఘనంగా నిర్వహించారు.దువ్వూరు మండల పరిధిలోని పాత దువ్వూరు లో వెలసిన శ్రీ రామాలయం నుండి దువ్వూరు మీదుగా పుల్లారెడ్డిపేటలోని డిగ్రీ కళాశాల యందు రాములవారి పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా రాములవారి రథం ముందర తెలుగు సాంప్రదాయ పద్ధతిలో కోలాటం ,చెక్కభజనతో దువ్వూరు గ్రామ ప్రజలు వీటిని వీక్షించి చాలా ఆనందించారు. ఆలయ అర్చకులు సురేంద్ర శర్మ, ఆలయ చైర్మన్ కొర్రపాటి సుబ్బరాయుడు, ఈవో శ్రీపాణి సుజయ శీల కోదండరామ స్వామి దేవాలయం దేవస్థానం నందు హాజరయ్యారు. అలాగే మండలం లోని గొల్లపల్లె, మదిరేపల్లె, గడిపాడు, కానగూడూరు, ఇడమడక గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవచైర్మన్‌నగిరి శ్రీకాంత్ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.తదితరగ్రామాలలో పారిపేట ఉత్సవాలు నిర్వహించిదేవునిఘనంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో దువ్వూరు గ్రామ మరియు మండల ప్రజలు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



గొల్లపల్లెలో ఊరేగిస్తున్న శ్రీ సీత రామలక్ష్మణ విగ్రహాలు

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# గత 35 రోజులుగా అంగన్వాడీల నిరవధిక సమ్మె : స్పందించని ప్రభుత్వం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గత 35 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతుగా ఆటో కార్మికులు నాయకులు అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు అలాగే సమ్మెలో పాల్గొన్న సిఐటియు టౌన్ కార్యదర్శి దాసరి విజయ్ మాట్లాడుతూ పండగలన్నీ ప్రభుత్వానికి కష్టాలని అంగన్వాడిలకు అన్నట్టుగ తయారైంది ఈ రాష్ట్ర ప్రభుత్వం గత 35 రోజుల నుండి ప్రభుత్వ తరపునుండి ఎన్ని బెదిరింపులు వచ్చినా భయపడకుండా అదురు బెదురు లేకుండా సమ్మె చేస్తున్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు జీతాలు పెంపు పరిష్కారం అయ్యేంత వరకు ఎన్ని పండగలు వచ్చినా సమ్మెను విరమి ంచేది లేదని అంటున్నారు అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అంగన్వాడీల ఉమ్మడి సంఘాల నాయకులను అనేకసార్లు చర్చలకు పిలిచి చెప్పిన మాటలే చెబుతూ జీవోల రూపంలో లేని హామీలు ఇస్తూ సంఘాల నాయకులు ఒప్పుకోకపోవడంతో మహిళానాయకురాళ్లు అని చూడకుండా బెదిరింపుల ధోరణితో సజ్జల వ్యవహరించడం సరి కాదని అన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత అని ఎన్నో కార్యక్ర మాలు చేస్తుంది అని అన్నారు మరిఅంగన్వాడీలుమహిళలు.కాదా అని ప్రశ్నించారు అలాగేకేంద్ర ప్రభుత్వము అంగన్వాడి వ్యవస్థకు సంవత్సరం బడ్జెట్లో లక్షల కోట్లు తగ్గిస్తుంది ఇది అడగడం చేతకాదు రాష్ట్ర ప్రభుత్వానికి అలాగేఅంగన్వాడి బడ్జెట్ ఉన్నదే అంతంత మాత్రం వాటి నుండి ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసి. అంగన్వాడీలకు సెల్ ఫోన్లు ఇచ్చారు ఫోన్ అయితే ఉంది గాని వాటిలో సిగ్నల్ ఉండదు బోలెడన్ని యాప్లు పెట్టి పని భారం పెంచి పనికిరాని సెల్లులు ఇచ్చి అతి తక్కువ జీతాలకు పని చేయాలంటే ఎలా పని చేస్తారు అంగన్వాడీలు అని అన్నారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల స్పందించి జీతాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు.. కార్యక్రమంలోసిపిఎంకమిటీ సభ్యుడు హుస్సేన్వలి ప్రభాకర్. అక్బర్. రాజేష్ మోష అలాగే. అంగన్వాడి యూనియన్నాయకులుభాగ్యమ్మ లక్ష్మీ దేవి.కులాయమ్మ. అలాగేఅంగన్వాడివర్కర్లు పాల్గొన్నారు

# ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికొదిలిన రాష్ట్ర ప్రభుత్వం

-యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ ఆరోపణ - గాలిపటాలు ఎగరేస్తూ వినూత్న నిరసన




**కలసపాడు మేజర్న్యూస్ :** బద్వేల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ ఆరోపించారు.సోమవారం ఉదయం మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బద్వేలులోని ఆర్డీఓ కార్యాలయం వద్ద గాలిపటాలను ఎగరేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని గాలిపటాలలాగే గాలికి వదిలేసిందని పేర్కొంటూ వినూత్న నిరసనను చేపట్టారు.ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడతామని, ఉద్యోగులకు మెరుగైన వేతనాలు చెల్లిస్తామని, తాము అధికారంలోకి వస్తే వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఎన్నికలకు ముందు హామీలిచ్చి, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి సర్కార్, గద్దెనెక్కాక ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందన్నారు. మెరుగైన వేతనాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, మాట తప్పి ఉన్న జీతాలలో కోత విధించి చరిత్రకెక్కిందన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న రాష్ట్ర ప్రభు త్వం మాట తప్పి, మడమ తిప్పి, సిపిఎస్ కంటే దుర్మార్గమైన జిపిఎస్ విధానాన్ని అమలు చేసిందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుపడతామన్న ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో జీవో 117 ను అమలు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తమ అవసరాలకు వాడుకున్నదని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 18 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. 2023 జూలై ఒకటో తేదీ నుండి నూతన పిఆర్సీని అమలు చేయాల్సి ఉండగా, కమిషన్ ను నియమించి చేతులు దులుపుకుందే తప్ప విధివిధానాలు రూపొందించి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. తక్షణమే నూతన పిఆర్సీ ని అమలు చేయాలని, అంతవరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. యుటిఎఫ్ పోరాటానికి తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ప్రావిడెంట్ ఫండ్ కు చెందిన బకాయిలలో అరకొర చెల్లింపులు చేసిందన్నారు. అన్ని రకాల బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివ ప్రసాద్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండలం అధ్యక్షులు వీరదాసరి క్రిష్టఫర్, అట్లూరు మండల అధ్యక్షులు సి.కంచిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, పి.చక్రపాణి, ఎస్.మస్తాన్ వల్లి, ఎస్.ఎం.డి.గౌస్, ఎన్.పవన్ కుమార్, డి.కొండయ్య, టి.పెంచలయ్య, చంద్రశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# మిత్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రతిపనిధర్మంవైపే- జాతిపునర్నిర్మాణంలో భాగంగా స్నేహబంధం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తెలుగు లెక్చరర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ మిత్రులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు ప్రాణ స్నేహితుడు కమ్మయ్య నా జీవితంలో ఎన్నో మలుపులకు కారణం రావణ కాస్ట లో ఉన్న నా ప్రాణాన్ని రాముని వలే వచ్చి ధర్మం వైపు నడిపిన ధర్మ జీవి ఫకీరయ్య ప్రాణాలు చిలకలో ఉన్నట్టు నా ప్రాణాలు నా మిత్రుని చేతిలో ఉంది అందరూ స్నేహితులు కొంత మంది మన జీవితాల్లో కష్ట సుఖ సంతోషాలు పంచుకోవడానికి మన తప్పులను ఎత్తిచూపుతూ మనలో మా ర్పును తీసుకొచ్చే వాడు నిజమైన స్నేహి తు దేశభక్తి ధర్మం సమాజం వైపు దేశ ధర్మోద్ధరణ చేద్దాం శత్రుశేషం తుంచి వేద్దాం అన్నట్లు నడవడిక భావాలతో ప్రతి కష్టానికి ధైర్యం ప్రతి విజయానికి నేనున్నానన్న భరోసా కల్పిస్తూ పూరి గుడిసెలో ఉన్న జాతీయ జ్యోతి ఆత్మీయకు అనురాగానికి పెట్టింది పేరు పచ్చులుండి దేశం కోసం పని చేసిన రోజులు ఎన్నో కాలే కడుపులతో కోట్ల చుట్టు ధర్మ ప్రయాలెన్నో సొంత డబ్బులతో ఊరురా ధర్మజాగరణ స్వయం సేవకులుగా మేమున్నామంటూ కదిలిన కదలికలెన్నో అనాధ ఆకలి కేకల కోసం చేసిన ధర్నాలు ఎన్నో యువకుల్లో ప్రేరణ దేశం వైపు మరలింపు స్వాతంత్ర సమరమున స్వచ్ఛంద గతులైనట్లు చీకటిని చీల్చే సూర్యుడివలెధర్మం వైపు ఎన్నో కష్టాలు ఒడిదుడుకులను ఎదు ర్కొంటూ మా వంతుఈదేశానికి ఏదో సేవ చేయాలని భావంతో స్నేహభావంతో ముందుకు పోతున్న మా ఇద్దరి స్నేహబంధం మరెన్నో జాతీయతవైపు మలుపులకు కారణం కావాలని ఈ హృదయం మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.

# శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు ముగింపు




**పులివెందుల రురల్ మేజర్న్యూస్ :** శిల్పారామంలోసంక్రాంతి సంబరాలలో భాగంగా మంగళవారం సాయంత్రం కనుమ పండుగ సంద ర్భంగా శిల్పారామంలో ఒక్క ఛాన్స్ ప్రోమో రిలీజ్ కార్యక్రమం, కామెడీ స్కిట్స్, డ్యాన్స్ ప్రోగ్రాం ప్రేక్షకులను ఎంతగానో అలరించాయాని శిల్పా రామం పరిపాలన అధికారి సుధాకర్ పేర్కొన్నారు.సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా ముగిసాయి. కార్యక్రమంలో రామాపురం దర్శకుడు హేమా రెడ్డి, సారథి మూవీ దర్శకుడు జకార్తా రమేష్, మా ఊరి సిన్మా పులివెందుల మహేష్, నృత్య శిక్షకులు శర్వన్, నంద మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# కన్నుల విందుగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

**రామాపురం మేజర్న్యూస్ :**మండలంలోని 13 గ్రామపంచాయతీలలో కన్నుల విందుగా అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు జరుపుకొని మంగళవారం కనుమ పండుగతో సంక్రాంతి సంబరాలు ముగించారు. పలు గ్రామాల్లో సోమవారం నుండి భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభించి వారి వారి బంధుమిత్రులతో కలుసుకొని పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ భోగి సంక్రాంతి కనుమ పండగలను సాంప్రదాయపద్ధంగా జరుపుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కనుమ పండుగ రోజు చిట్లా కుప్పలు వేసి పశువులను పూజించి అంగరంగ వైభవంగా సంక్రాంతిని జరుపుకున్నారు



# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని అశోక్ నగర్ కు చెందిన వ్యక్తి విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు ఎస్సై తిరుపాల్ నాయక్ వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మినేని మదన్మోహన్ (38) సోమవారం రాత్రి తన పొలంలోని అరటి చెట్లకు నీరు పారగట్టేందుకు వెళ్లగా పొలం వద్ద ఉన్న స్టే వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదవశాత్తు షాక్ కు గురయ్యాడు. దీంతో వెంటనే మదన్మోహన్ మృతి చెందాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# మద్యం బాటిళ్లు స్వాధీనం

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక ఐటిఐ కాలేజీ వద్ద అక్రమ మద్యం 26 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిరుపాల్ నాయక్ తెలిపారు. మంగళవారం రాబడిన సమాచారం మేరకు స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన జాల ఈశ్వరయ్య వద్ద మద్యం బాటిళ్లను గుర్తించి, అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ముస్లిం సోదరులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ యనమల సుధాకర్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని ప్రజలు సంక్రాంతి పండుగను చాలా వైభవంగా జరుపుకోవడం జరిగింది. అలాగే పట్టణంలో మంగళవారం కనుమ పండుగ సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పట్టణంలోని హిందూ ముస్లిం సోదరులకు పసందైన భోజన ఏర్పాట్లు చేశారు. తన ఆహ్వానమును స్వీకరించి విందుకు హాజరైన పోరుమామిళ్ల పట్టణ ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి బొజ్జరోషన్న, మాజీ సర్పంచ్లు బిజ్జా భాష, ఇమామ్ హుస్సేన్,మాజీ ఎంపీటీసీ లేత్ మిషన్ షరీఫ్, పట్టణ అధ్యక్షుడు మస్తాన్, ప్రొఫెసర్ భాష, బంగారు అంగడి రఫీ ,మొగల్ చిన్న, మహబూబ్ బాషా, గంగా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
బుధవారం 17 జనవరి 2024

# అంగరంగ వైభవంగా మైదుకూరు సంక్రాంతి సంబరాలు

– సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన కళాకారులు – లక్ష్మీ మాధవరాయునికి ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి ఉత్సవాలు

– కనుల పండుగగా భూదేవి శ్రీదేవి సమేతుడై ప్రజలకు దర్శనమిస్తున్న మాధవరాయుడు స్వామి రథం ముందర తెలుగు సాంప్రదాయాలు

– మాధవరాయ స్వామి ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు,, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర



**మైదుకూరు మేజర్ న్యూస్ :** కనుమ పండుగ పురస్కరించుకునిభూదేవి శ్రీదేవి సమేతుడై ప్రజలకు దర్శనమిస్తున్న మాధవరాయుడు స్వామి పర్వేట ఇందులో భాగంగా మైదుకూరు పురవీధుల్లో మాధవరాయ స్వామి రథం ముందర తెలుగు సాంప్రదాయ పద్ధతుల్లో సాంస్కృతిక దుస్తులతో కోలాటం చెక్కభజన కేరళ డ్రమ్స్ లతో తోలుబొమ్మలాటలతో శంఖాలతో భాజా భజంత్రీలతో బాణాసంచారాలతో ఉత్సవ ముందుకు సాగుతుంటే మైదుకూరు నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుండి అనేకమంది ప్రజలు స్వామివారి ఫార్వేట రథోత్సవాన్ని చూడటానికి వేలాది మంది జనాలు భక్తులు తండోపతండాలుగా వచ్చి కాయ కర్పూరం అర్పించి అక్కడ జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను కనుల విందుగా చూడడం జరిగింది. మైదుకూరులో వెలసిన శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి దేవాలయంలో సంక్రాంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా విశేష పూజలు అందుకున్న మాధవ రాయునికి ధనుర్మాసం ముగింపు సందర్భంగా సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భూదేవి శ్రీదేవి సమేత లక్ష్మీ మాధవ రాయుడు సందర్భంగా వేకువజాము నుండి విశేష పూజలు అందుకున్నారు. మాధవ రాయుని దర్శనానికి ప్రజలు విరివిగా పాల్గొన్నారు. మాధవ రాయుడు శేషతల్పము పైన పవళిస్తూ శ్రీదేవి భూదేవి సమేతుడై



ప్రజలకు దర్శనమిచ్చారు. అనంతరం సాయంత్రం మైదుకూరు మాధవరాయ స్వామి ఆలయం ఉన్న పాత ఊరులో భూదేవి శ్రీదేవి సమేతుడై ఊరేగింపు నిర్వహించారు. ప్రజలు తమ ఇంటి వద్దకు వచ్చిన మాధవరాయానికి భక్తిశ్రద్ధలతో కాయ కర్పూరం అర్పించి మాధవరాయుని దీవెనలు పొందారు. ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు, మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ,బిజెపి మైదుకూరు నియోజకవర్గం కరీంనగర్ మాచనూరు సుబ్బరాయుడు ఎండోమెంట్ అధికారులు మరియు సభ్యులు మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. భారతదేశ సంస్కృతి భారతదేశంలో వేర్వేరుగా ఉన్న అన్ని మతాలు, వర్ణాలు, కులాల , వర్గాల సమష్టి కలయిక. భారతదేశంలోని భిన్న సంస్కృతుల ఏకత్వం. భారతదేశము లోని వివిధ భాషలు, మతాలు, సంగీతం, నృత్యం, ఆహారం, నిర్మాణ కళ , ఆచారాలు, వ్యవహారాలు దేశంలో ఒక్కో ప్రాంతానికి ఎంతో భిన్నంగా ఉంటాయి. భారతీయ సంస్కృతి అనేది అనేక సంస్కృతుల సమ్మేళనంగాపిలువబడుతున్నది , ఇది భారత ఉపఖండం మొత్తంలో విస్తరించి ఉంది , అనేక వేల సంవత్సరాల చరిత్రను ప్రభావితం చేసింది. భారతీయ సంస్కృతిలో వైవిధ్యమైన భాగంగా ఉన్న భారతీయ మతాలు, భారతీయ తత్వశాస్త్రం , భారతీయ వంటకాలు వంటి అనేక



అంశాలు ప్రపంచవ్యాప్తంగాబలీయమైన ప్రభావం కలిగి ఉన్నాయి.సంక్రాంతి, పండగ ప్రాముఖ్యత.తెలుగు వారు పెద్ద పండుగ అని ముద్దుగా పిలుచుకునే పండుగ సంక్రాంతి. ఈ పండుగ రోజుల్లో తెలుగు లోగిళ్ళు కొత్త అల్లుళ్ళతోను, బంధుమిత్రులతోను కలకలలాడుతుంటాయి. సంక్రాంతి పండుగ విశిష్టత ఏమిటంటే ఈ రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. మకర సంక్రమణం జరిగింది కనుక దీనిని మనం మకర సంక్రాంతి అని పిలుచుకుంటాం. సంక్రాంతి పండుగ తరుచుగా జనవరి 14 లేదా 15 వ తేదిల్లో వస్తుంది. సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగ భోగి సంక్రాంతి తరువాత వచ్చే పండుగ కనుమ ఈ పండుగను హిందువులు వివిధ రాష్ట్రాల్లో పేర్లు వేరైనా చాలా పవిత్రంగా జరుపుకుంటారు. దీనిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ అని తమిళనాడులో పొంగల్, పంజాబ్ లో లోహిరి, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఉత్తరయన్ అని పిలుస్తారు. ఈ పండుగను కేవలం మన దేశంలోనే కాక మన పొరుగు దేశాలైనటువంటి భర్మ, నేపాల్, థాయిలాండ్ దేశాల్లో కూడా జరుపుకుంటారు. ఈ పండుగ యొక్క ప్రత్యేకత ఏమిటంటే నెల రోజుల ముందునుండే పండగ హడావిడి మొదలవుతుంది. ప్రతి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో స్వాగతం పలుకుతాయి. వేకువజామున హరినామ సంకీర్తనలతో హరిదాసు



నెలంతా వస్తూ ప్రజలను భక్తి మార్గంలోకి మళ్లిస్తాడు. గంగిరెద్దులు, కోడి పందాలు, ఎడ్ల పందాల మాట సరేసరి. ఒక్కమాటలో చెప్పాలంటే మన తెలుగు సంప్రదాయం మొత్తం ఈపండుగలో ప్రతిబింబిస్తుంది. ఇంటిల్లిపాది మిగతా రోజులు ఎక్కడున్నా సరే ఈ పండుగ సమయానికి ఇళ్ళల్లో వాలిపోతారు. పిండివంటల తయారికి పండుగకు పది రోజుల ముందు నుంచే హడావిడి మొదలవుతుంది. అరిసెలు, పాకుండలు, సకినాలు, మిటాయిలు ఈ పండుగకు ప్రత్యేకమైన వంటకాలు. ఈ సమయంలోనే పంట మొత్తం రైతులకు చేతికోస్తుంది. దీనితో ఎ పడుగకైన ఖర్చుకు వెనుకాడుతరేమో కాని ఈ పండుగకు మాత్రం సందేహించారు. ఇంట్లో వున్నా ప్రతి ఒక్కరు కొత్త బట్టలు కొనుక్కుంటారు. అలాగే సంక్రాంతికి గాలిపటాలు ఎగురవేస్తాం. అందుకే దీనిని గాలిపటాల పండుగ అని కూడా అంటారు. సంక్రాంతి రోజున వేకువజామున నిద్రలేచి తలంటు స్థానం చేసి తెలుగింటి ఆడపడుచులువాకిట్లో సింగారంతో ముగ్గులు పెడుతుంటే. పెద్దవారు ఇంటికి తోరణాలను అలంకరిస్తారు. సేమ్య పాయసం, గారెలు, బూరెలు మొదలైన పిండి వంటలు







ఆరగించి పనివారికి, రజకులకు ఇంకా ఇంటి పక్కవారికి తాము వండుకున్న పిండివంటల రుచి చూపిస్తారు. కొత్త అల్లుళ్ళకు ఈ పండుగ మరీ ప్రత్యేకం. ఎక్కడున్నా సరే భార్యతో అత్తారింటికి వెళ్ళడం ఆనవాయితీ. పితృ దేవతలకు ఈ రోజున పితృ తర్పనాలు సమర్పిస్తారు. ఈ పండుగ ఒకెత్తు అయితే ముందు వెనక వచ్చే పండుగలు మరో ఎత్తు అవే భోగి, కనుమ. ముందుగా భోగి పండుగ ప్రత్యేకత తెలుసుకుందాం. సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగ భోగి. ఈ రోజున అందరూ కుడా వేకువజామున నిద్ర లేచి ఇంట్లో వున్నా పాత సామాను, ఆవు పేడతో చేసిన పిడకలు మొదలైన వాటితో మంటలు



వేస్తారు. వీటినే భోగి మంటలు అంటారు. ఆ తరువాత సాయంత్రం సమయంలో బొమ్మలను చక్కగా అలంకరించి బొమ్మల కొలవు ఏర్పాటు చేస్తాం. చంటి పిల్లలున్న వారు రేగి పండ్లు పోసి..ముత్తైదువులందరికి వాటిని పంచుతారు. వీటినే భోగి పండ్లు అంటాం. ఇక కనుమ పండుగ సంక్రాంతి తరువాతి రోజు వస్తుంది. ఈ రోజు పశువులకు పూజ చేస్తారు. గంగిరెద్దు మేలంవారు గంగిరెద్దులను చక్కగా అలంకరించి ప్రతి ఇంటికి వెళ్లి అయ్యవారికి దండం పెట్టు. అమ్మ వారికీ దండం పెట్టు అంటూ సన్నాయి వాయిద్యం వాయిస్తూ గంగిరేద్దులచే లయబద్ధంగా నృత్యం చేపిస్తూ ఆ ఇంటివారు ఇచ్చే కానుకలను స్వీకరిస్తారు. కనుమ పండుగ రోజు తరువాత వచ్చేది ముక్కనుమ మాంసాహారం, మినుప గారెలు వండుకుంటారు. ముక్యంగా ఈ ముచ్చటైన మూడు రోజుల పండుగకు తెలుగు లోగిళ్ళు కలకలలాడుతాయి. ఇదండి సంక్రాంతి పండుగ విశిష్టత కలిగి ఉంది.

## ప్రైవేట్ ట్రావెల్స్ అధిక చార్జీలు దోపిడిని అరికట్టడంలో రవాణాశాఖ అధికారులు విఫలం

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ పేరుతో ప్రైవేట్ ట్రావెల్స్ వారు అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నారని ఏపీఎస్ఆర్టీసీ కంటే అదనంగా రెండింతలు ఆన్ లైన్ యాప్ లు ద్వారా చేర్చి బహిరంగంగా టికెట్ ధరలు ప్రయాణికులు నుండి ప్రైవేట్ ట్రావెల్స్ వసూలు చేస్తున్నారని అన్నమయ్య జిల్లాకు చెందిన రవాణా శాఖ అధికారులు చోద్యం వెనుక ఆంతర్యం ఏమిటని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ప్రశ్నించారు.లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లె గ్రామ పంచాయతీ జాండ్రపల్లెలో మంగళవారం నాడు సమావేశంలో మాట్లాడుతూసంక్రాంతి పండుగను ఆసరా చేసుకొని వివిధ ప్రాంతాల నుంచి నగరాలలో స్థిరపడిన వారు తమ స్వగ్రామల నుండి తిరుగు ప్రయాణంలో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఏపీఎస్ఆర్టీసీ టికెట్ ధరలకు అనుగుణంగానే ప్రైవేట్ ట్రావెల్స్ టికెట్ ధరలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ వాటి



నిబంధనలను తుంగలో తొక్కి ఆర్టీఓ రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల నుండి లక్షలాది రూపాయలు మామూళ్లు తీసుకున్నారని ఆరోపణ చేశారు.అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి విజయవాడకు ఆర్టీసీ టికెట్ 721 రూపాయలు అని అదే ట్రావెల్స్ అయితే 1300 నుండి 1400 రూపాయలు, రాయచోటి నుండి హైదరాబాద్ కు ఆర్టీసీ టికెట్ 764 రూపాయలు ఉంటే అదే ప్రైవేట్ ట్రావెల్స్ వారు 1900 రూపాయలు నుండి 2200 వరకు రాయచోటి నుండి బెంగళూరుకు ఆర్టీసీ బస్సు 330 రూపాయలు, ప్రైవేట్ ట్రావెల్స్ అయితే 1200 రూపాయలు నుండి 1500 వరకు ప్రయాణికుల నుండి బహిరంగంగా వివిధ యాప్ లు ద్వారా ఆన్ లైన్ లో చేర్చి ఇలా దోపిడీకి గురి చేస్తున్న రవాణా శాఖ అధికారులు పట్టినట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు.జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని ప్రయాణికుల నుండి ప్రైవేట్ ట్రావెల్స్ అధిక టికెట్ ధరలను నియంత్రించాలని ఆర్టీసీ ప్రకారమే టికెట్ వసూలు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, చంద్రశేఖర్,అనిల్,యశ్వంత్, అరుణ్ తేజ్, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండలాగుడు పోటీలు

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ప్రొద్దుటూరులోని స్థానిక దొరసాని పల్లె రేణుక ఎల్లమ్మ దేవాలయం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొనిఈరోజు జ్యోతి మహోత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా ఆలయ కార్యవర్గ సభ్యులు రెండు జ్యోతులను చేశారు.వరలక్ష్మి హాస్పిటల్ వైద్యులు డా.కిశోర్ రెడ్డి,డా.వరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయం దగ్గర ఈరోజు ఉదయం నుండి బండలాగుడు పోటీలు జరిగాయి. ఈ పోటీలలోచుట్టుపక్కలనుండి 33 ఎద్దులు బండలాగుడు పొందేలకు వచ్చాయి ఈకార్యక్రమాన్నిస్థానికవైసిపినాయకులుపాతకోటబలరాంరెడ్డి నిర్వహించారు.



# చిన్న వెంతుర్ల గ్రామంలో 80 కుటుంబాలు టిడిపిలో చేరిక



### పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండలం చిన్న వెంతుర్ల గ్రామంలో పర్యటించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి 80 కుటుంబాల వారిని పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారు కోట వెంకట శివరామిరెడ్డి ఎక్స్ సర్పంచ్, మొలక వెంకటేష్ సర్పంచ్, గోపాల్, వెంకటేశ్వర రెడ్డి, వెంకట తిప్పారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి శివ పార్థ రెడ్డి, వెంకట వంశీధర్ రెడ్డి,శివ, ఏకనాథరెడ్డి, శివనాథరెడ్డి, తిప్పారెడ్డి, రామనాథరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, చెన్నారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, పాములేటి, మహమ్మద్, మస్తాన్, మాబు శుభహాన్, అబ్దుల్, మహమ్మద్ హుస్సేన్, ఇస్మాయిల్, చిన్న అబ్దుల్, అన్నమయ్య, పుల్లయ్య, చిన్న పుల్లయ్య, పెద్ద నరసింహులు, నడిపి నరసింహులు, చిన్న నరసింహులు, మద్దిలేటి, సుబ్బన్న, వెంకటరాముడు, భాస్కర్, రంగన్న, రాజన్న, రవి, ఖాదర్, సుధాకర్, సుందర్, పెద్ద మౌలాలి భాష, ఫక్రుద్దీన్, కేశవరెడ్డి, పెద్ద మౌలాలి రెడ్డి, పి. నాగేశ్వర్ రెడ్డి, బి.రవి, సురేంద్ర, నరేంద్ర, సురేష్, చెన్నయ్య, నతానేలు, తిమోతి,చెన్నారెడ్డి,తదితరకుటుంబాలవారుపార్టీలో చేరినారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికులు లాగా పనిచేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం పై అసమ్మతి తోనే టిడిపిలో చేరుతున్నామని వైఎస్ఆర్ పార్టీలో ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్సీ శివ నాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ గోవిందు, పాపిరెడ్డి, కొండయ్య యాదవ్, రాయల్ కిరణ్, వాసుదేవ రెడ్డి,రవి,ప్రతాప్ రెడ్డి, రామచంద్రారెడ్డి, గంగయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# జేపీసీ కన్వీనర్ కొలికిపూడి శ్రీనివాసరావును సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు వారి బృందం



**సంబేపల్లి మేజర్న్యూస్ :** సంబేపల్లి మండలం గుట్టపల్లె సమీపాన ఉన్న జియంసి కళ్యాణ మండపం అధినేత మారుతి నాయుడు ఆహ్వానం మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన అమరావతి జేఏసి కన్వీనర్ ,మేధావి కొలికిపూడి శ్రీనివాసరావ్ ను కలిసి దుశ్శాలువ ,పుష్పగుచ్ఛాలతో సత్కరించిన , ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యదర్శి రామాంజనేయులుదళిత సంఘాల నాయకులు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని సాధించుకోవాలని ప్రజలకు సుపరిపాలన అందించే రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని అరాచక పాలనకు స్వస్తి పలకాలనిరాబోవురోజుల్లో యువ నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాలని వారుఅభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో కల్యాణ మండపం యజమానులు, మాజీసర్పంచ్గోపాల్సిపిఎంనాయకులు చంద్ర దళిత నాయకులు గంగాధర్ వి వెంకటరమణ సురేష్ అమరనాథ లతోపాటు ప్రజలు పాల్గొన్నారు

# డీసీసీ అధ్యక్షులు అల్లా బకాష్ను కలిసిన వేల్పుల శ్రీధర్



**మదనపల్లె,మేజర్న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రమైన రాయచోటిలో కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అల్లా బకాష్ ని మదనపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా అల్లా బకాష్కి పుష్పగుచ్ఛం అంద జేసి, శాలు వాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేగంగా మారుతున్నటువంటి రాజకీయ సమీకరణాలు గురించి కాసేపు చర్చించడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర,వై.ఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడం పార్టీ విజయానికి నాంది అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్ని కూడా ప్రజలకు మేలు చేకూర్చా యన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకొస్తున్న టువంటి సంక్షేమ పథకాలతో ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆయన వెల్లడించారు. త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికలకు అన్నమయ్య జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన కార్యా చరణపై సమాలోచనలు జరిపామన్నారు. ఏది ఏమైనా పుటికీ మరి కొద్ది రోజుల్లో దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీఅఖండవిజ యం సాధించి, రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని ఆయనధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు పారేశి పాల్గొన్నారు.

# వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

### ఏపీసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్

కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా వైయస్ షర్మిల రెడ్డిని నియమించడం సంతోషదాయకమని, ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు . స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయగా ఆమెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయిలో పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తండ్రి అడుగుజాడల్లో, వైయస్ వారసురాలిగా కాంగ్రెస్ పార్టీ పురోగతికి తమ తోడ్పాటు అందిస్తామని వివరించారు. రాష్ట్రంలోనివైసీపీ,తెలుగుదేశంపార్టీలు బిజెపి బానిస పార్టీలుగా పనిచేస్తున్న దురవస్థలో, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో విజయ పదం వైపునకు నడిపిస్తారని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల పై పూర్తిగా పార్టీ విశ్వ సిస్తోందన్నారు.